కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
ఆదివారం 3, నవంబర్ 2024 16 పేజీలు



## రాజన్న ఆలయానికి కార్తీక శోభ



2లో...

**భక్తులతో కిక్కిరిసిన ఆలయ పరిసరాలు**

**స్వామివారిని దర్శించుకున్న 50వేల మంది భక్తులు**

వేములవాడ, ప్రభాతవార్త: ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం కార్తీక శోభను సంతరించుకుంది.

# వీధి కుక్కలతో భయం.. భయం

2లో..



**గుంపులు గుంపులుగా రోడ్డుపైనే వీధి కుక్కలు**

**రోడ్డు వెంట చిన్నారుపై పడి దాడులు**

**కుక్కల దాడిలో బాలిక, వృద్ధురాలికి తీవ్ర గాయాలు**

**పశువు, గొర్రెలపై దాడితో మృత్యువాత**

**ఇప్పటికి అనేక గొర్రెలు, మేకలు పశువులు మృతి**

**వాహణ దారుల వెంట పడి దాడులు**

**భయాందోళనలో జిల్లా ప్రజలు**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త: వీధి కుక్కలు వృద్ధులపై, చిన్నారులపై, మనుష్యులపై, పశువు, గొర్రె, మేకలపై వాహన దారులను వెంబడిస్తూ దాడులు చేసి గాయపర్చడంతో ప్రజలు భయాందోళనకు గురౌతున్నారు. జగిత్యాల జిల్లాలో జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, రాయికల్, ధర్మపురి ఐదు మున్సిపాల్టిలతో, 18 మండలాలతో పాటు మరో రెండు కొత్త మండలాలలో వీది కుక్కల బెడద ఎక్కువ కావడంతో పాటు పశువులు బర్రెలు, ఆవులపై గొర్రెలు, మేకలపై దాడులు చేసి గాయ పరచడంతో అవి తీవ్ర గాయల పాలై మృతి చెందుతున్నాయి. అంతే కాకుండా రోడ్డు వెంట వెళ్లుతున్నా చిన్న పిల్లపై, వృద్దులపై మనుష్యులపై దాడి చేస్తు కరవడంతో తీవ్ర గాయలై చికిత్సలు చేయించుకోవడం జరుగుతుంది. అంతే కాకుండా రోడ్డు వెంట వెళ్లు తున్న ద్విచక్ర వాహనాలతో పాటు, పెద్ద వాహనాల వెంట పడి తరుముతున్నాయి.

## కలిసికట్టుగా పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యం

2లో...



**పగలు, పంతాలతో సాధించేదేమి లేదు**

**గత ప్రభుత్వం కమిషన్ల కోసం కక్కుర్తి పడి కేంద్ర నిధులను డైవర్ట్ చేసింది**

**కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్**

మల్యాల, ప్రభాత వార్త: నాయకులు కలిసికట్టుగా అభివృద్ధి కోసం పాటుపడి ప్రజల ఆకాంక్షను తీర్చి అభివృద్ధికి పాటుపడాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. శనివారం మల్యాల మండలం నూకపల్లి నుండి వేములవాడ నియోజకవర్గం పరిధీలోని మేడిపల్లి మండలం కాసారం వరకు గల సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చేందుకు రూ. 25 కోట్ల కేంద్ర నిధులతో చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనులను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తో కలిసి ఆయన శంఖుస్థాపన చేశారు.

## సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలి

2లో...



**బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్**

**సమగ్ర కులాల స్థితి గతులు తెలుసుకునేందుకు ప్రజాభిప్రాయ సేకరణ**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న సమగ్ర కుటుంబ ఇంటింట సర్వేలో స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ అన్నారు. శుక్రవారం బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, బీసీ కమిషన్ బాల మాయ దేవితో కలిసి కరీంనగర్ జిల్లా కలెక్టరేట్‌లోని ఆడిటోరియం హాల్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని సమగ్ర కులాల స్థితిగతులపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు.

## యోగాతో సార్వత్రిక శక్తి, ఆధ్యాత్మిక జ్ఞానం

**కరీంగనర్ కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్, ప్రభాతవార్త: అలసటను దూరం చూస్తూ మానసిక దృడత్వాన్ని అందిస్తూ. నిత్య నూతన ఉత్సాహాన్నిచ్చే యోగలో జిల్లాలోని ఉద్యోగస్తులకు ప్రత్యేకంగా శిక్షణ వచ్చే నూతన సంవత్సరం నుంచి నిర్వహించనున్నట్లు కరీనంగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. జిల్లా క్రీడలు యువజన శాఖ, యోగా అసోసియోషన్ల సంయుక్త ఆధ్వర్యలో కరీంనగర్‌లోని డాక్టార్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో శనివారం జరిగిన జిల్లా స్థాయి ఆహ్వానిత యోగాసనా పోటీల కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరైనారు.



2లో...

# యోగాతో సార్వత్రిక శక్తి, ఆధ్యాత్మిక జ్ఞానం



మొదటి పేజీ తరువాయి...

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మన పూర్వీకులు అందించిన వారసత్వ సంపద అయిన యోగాతో కేవలం ఆధ్యాత్మిక జ్ఞానమే కాకుండా సార్వత్రిక శక్తి అలవర్చుకునే అవకాశం ఉందని నేటి సమాజంలో వయసుకు అనుగుణంగా ఇష్టమైన క్రీడల్లో పాల్గొనడం, యోగా చేయడం తప్పనిసరి అన్నారు.తనకు యోగా అంటే అమిత అభిమానమని అవకాశం ఉంటే క్రీడాకారిణీగా, కనీసం జట్టుకు మేనేజర్ గానైనా జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనాలని ఉందని అభిలాషించారు. 30ఏళ్ళ వయసు వచ్చే వరకు జీవితంలో ఏమి చేయాలేదో ఏమి చేయలో యోగా చెబుతుందన్నారు.పాఠశాల,ఇళ్లలో పిల్లలు కేవలం ద్యానానికే పరిమితం కాకుడదని, యోగాతో అనంత ప్రతిభ సొంతం చేసుకోవాలన్నారు. చిన్నారులు ప్రదర్శించిన యోగాసనాలు చూస్తే ఆనందం, గర్వంగా ఉందన్నారు. వీరిలో ఎముకలు, కండరాలు ఉన్నాయా అనే సందేహంతో రబ్బర్ బాండ్‌లా సాగుతూ చేసిన యోగాసనాలు చిన్నారుల ప్రతిభకు నిదర్శనం అన్నారు. ఇటీవల జరిగిన జాతీయ స్థాయిలో జిల్లాకు చెందిన దీపక్‌కు స్వర్ణ పథకం సాధించిన స్పూర్తితో జిల్లా క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలన్నారు.అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ నవ్వడం కూడా యోగాలో ఒక భాగమని తెలిపారు. కరోనా సమయంలో యోగా చేయడం వలన చాలామంది ఆరోగ్యాన్ని పరిరక్షించుకున్నారని అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్ అన్నారు. జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్యక్షుడు సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ క్రీడాకారులకు ఎక్కువ పోటీల్లో పాల్గొంటే తమ నైపుణ్యాన్ని అంతగా యోరుగుపరుచుకునే అవకాశం ఉందన్నారు. జిల్లాలో యోగా అభివృద్ధికై విశేషంగా కృషి చేస్తున్న కలెక్టర్‌కు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జిల్లా యోగా అసోసియోషన్ ఆద్వర్యలో జాతీయ స్వర్ణ పతక విజేత దీపక్‌ను ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి. సుధాకర్, జిల్లా క్రీడల యువజన అధికారి శ్రీనివాస్ గౌడ్, జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ అనిల్ కుమార్, నెహ్రు యువ కేంద్ర కో ఆర్డినేటర్ రాంబాబు, జల్లా యోగా అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కన్న కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎన్. సిద్ధారెడ్డి, తెలంగాణ జూడో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి. జనార్ధన్ రెడ్డి, కోచ్‌లు వి.కిష్టయ్య, రామకృష్ణ, మల్లేశ్వరి, ఉప్పాల శ్రీనివాస్, ఆనంద్ కిషోర్, బి. సుష్మ, ప్రశాంత్, కోటేశ్వర్‌రావు, ప్రవీణ, వ్యాయామ ఉపాధ్యాయులు సమ్మయ్య, శ్రీనివాస్, నారాయణ, ఉపాధ్యాయులు సహ క్రీడాకారులు పాల్గొన్నారు.



# కలిసికట్టుగా పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యం

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ చాలా రోజుల తర్వాత ప్రోటోకాల్ పాటించడం కనిపించిందని, ఇది చాలా మంచి వాతావరణం అని, గత టిఆర్ఎస్ హయంలో ప్రోటోకాల్ పాటించలేదని, నిబంధనలను ఉల్లంఘించి కమిషన్లు, కాంట్రాక్టులు, బెదిరింపులకు ప్రాధాన్యతనిచ్చి చివరికి పనిచేయాలన్న అధికారులు కూడా చేయకుండా అడ్డుకున్నారని, గతంలో కేంద్రం మంజూరు చేసిన నిధులను కూడా మళ్లించి కమిషన్లు దండుకున్నారని విమర్శించారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఆ తర్వాత ప్రజా సమస్యలు అభివృద్ధి కోసం పాటుపడాలని, పార్టీలకు అతీతంగా పనిచేయాలన్నదే తమ అభిమతం అన్నారు. కేంద్ర ప్రభుత్వం రోడ్ల విస్తరణకు ఇచ్చిన 25 కోట్ల నిధులను సద్వినియోగం అయ్యేలా మల్యాల క్రాస్ రోడ్డు నుండి కాచారం వరకు విస్తరణ పనులు శంఖుస్థాపన చేయడం ఆనందంగా ఉందని, కేంద్రం రోడ్ల నిర్మాణాలకు సిఆర్ఐఎఫ్ నిధులను అధికంగా కేటాయిస్తుందని కేంద్ర మంత్రి సంజయ్ అన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ... ప్రజా సమస్యలు, అభివృద్ధి తమ ధ్యేయమని, చొప్పదండి నియోజకవర్గం అవసరమైన నిధులను కేంద్ర మంత్రి సంజయ్ సంజయ్ మంజూరు చేస్తామని పేర్కొనడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, ఎస్పి అశోక్ కుమార్, ఆర్‌డివో మధుసూదన్, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ, మండల కాంగ్రెస్ నాయకులు ఆదిరెడ్డి, ఆనంద రెడ్డి, సతీష్ రెడ్డి, బిజెపి నాయకులు బింగి వేణు, నేరెళ్ల శ్రావణ్, మల్లేశం, సురేష్ తో పాటు పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు. అంతకు ముందు మంత్రి రాక సందర్భంగా గజమాలతో కార్యకర్తలు సన్మానించారు.

# వీధి కుక్కలతో భయం భయం

మొదటి పేజీ తరువాయి...

అంతే కాకుండా రోడ్డు వెంట వెళ్లుతున్నా చిన్న పిల్లపై,వృద్దులపై మనుష్యులపై దాడి చేస్తు కరవడంతో తీవ్ర గాయలై చికిత్సలు చేయించుకోవడం జరుగుతుంది. అంతే కాకుండా రోడ్డు వెంట వెళ్ల తున్న ద్వీచక్ర,వాహనాలతో పాటు, పెద్ద వాహనాల వెంట పడి తరుముతున్నాయి. భారి వాహన దారులకు ప్రమాదాలు జరుగడం లేదు కాని ద్వీచక్రవాహన దారులను వెంబడించడంతో భయబ్రాంతులకు గురై వాహనం నుండి కింద పడి పోవడం కుక్కలు కింద పడ్డ వాహణ దారులపై దాడి చేయడంతో తీవ్ర గాయాల పాలౌతున్నారు.అంతే కాకుండా రాత్రి సమయంలో చౌరస్తాల వద్ద గుంపులు గుంపులుగా 10 నుడి 20 వరకు కుక్కలు ఉండడంతో రాత్రి పూట వెల్లుచున్న వారిపై దాడులు చేసి కరుస్తున్నాయి. జగిత్యాల పట్టణంలోని కృష్ణనగర్, బైపాస్ రోడ్డు, అరవింద్ నగర్, సాయిబాబా గుడి, విద్యానగర్, హనుమాన్ వాడ చౌరస్తా, విజయ పూరి గొవిందుపల్లే, బాలాజీటాకీస్, గాందినగర్, దరూర్‌క్యాంప్, కాపువాడ, జంబిగద్దె తదితర ప్రాంతాలలో వీది కుక్కలు రోడ్ల పై సంచరిస్తు గుంపులుగా ఉంటు దాడులు చేస్తున్నాయి. . సోమన్‌పల్లి, మల్యాల మండలం రాంపూర్, పెదగడపల్లి మండలం నంచర్ల, ధర్మపురి మండలం నంచర్ల ప్రాంతాలలో కుక్కల బెడద ఎక్కువ గా ఉండడం పిల్లలపై, పెద్దలపై, పశువులపై, గోర్రెలు, మేకల పై దాడులు చేయడంతో తీవ్ర గాయాల పాలయ్యారు . అంతే కాకుండా కథలాపూర్ మండలంలోని గంభీర్‌పూర్ గ్రామంతో పాటు పలు గ్రామాలలో . రాయికల్ మండలంలోని బోర్నపల్లి, జగన్నాత్ పూర్ గ్రామంలో పశువులు, గొర్రెలపై , వృద్దులపై దాడు లు చేస్తున్నాయి. కాగా తీవ్రంగా నష్టపోయిన వారికి ఇప్పటికి ఎలాంటి అర్థిక సహాయం రాలేదని భాదిదులు పేర్కొంటున్నారు. మల్యాల మండలంలోని ముత్యంపేటలో, పెగడపల్లి మండలంలోని దీకొండ. వెల్కటూర్ మండలంలోని ముత్తునూర్, రాంనూర్, చేగ్యాం తదితర గ్రామాలలో .కొరుట్ల టౌన్‌లోని అల్లమయ్య గుట్ట ప్రాతంలో గుంపులు, గుంపులు కుక్కలు ఉండి దాడులు చేసి పలువురిని గాయ పరుస్తున్నాయి. మెడిపల్లి మండలంలోని పలు గ్రామాలలో కుక్కల బెడద ఎక్కువగానే ఉన్నది. జగిత్యాల రూరల్ మండలంలోని హన్మాజిపేట, ధరూర్, సోమన్ పెల్లి, దాడి చేయగా హన్మాజిపేటలో కుక్కల బెడద ఎక్కువగా ఉన్నవి. గొల్లపల్లి మండలంలోని లోత్తునూర్, రఘవపట్నం, శేకల్ల, వెనుగుమట్ల, బొంకూర్ గ్రామాలలో అనేక మార్లు పశువులను గాయపర్చగా రైతులు పశువులకు వైద్య చికిత్సలు చేయించుకుంటున్నారు. అలాగే ధర్మపురిలో, సందయ్యపల్లే, పాశిగాం గ్రామంలో మనుష్యులపై పశువులపై కుక్కలు దాడి చేయడంతో భయ బ్రాంతులకు గురౌతున్నారు. ఈ కుక్కల దాడులలో అనేక పశువులు, గొర్రెలు, మేకలు మృత్యువాత పడుతుండగా, మనుష్యులపై దాడి చేయడంతో చికిత్స పొందుతన్నారు. గత వారం రోజుల క్రితం జగిత్యాల పట్టణంలోని చిలుకవాడలో వీది కుక్కలు వృద్ధురాలిపై తీవ్రంగా దాడి చేయడంతో గాయాల పాలైంది. కాగా గతంలో జగిత్యాల పట్టణంలో వీది కుక్కల బెడద ఎక్కువగా ఉన్నదని ఉన్నత అధికారులకు పిర్యాదు చేయగా పట్టణంలో విచ్చల విడిగా తీరుగుతు గాయపర్చుతున్న వీది కుక్కలను పుట్టుక శాతాన్ని నిర్మూలించడానికి పశువైద్య శాస్త్ర చికిత్సల నిపుణుల బృదంతో అపరేషన్లు చేయించి వీది కుక్కల పుట్టుక శాతాన్ని తగ్గించడానికి టిఆర్ నగర్‌లో రూంలు ఏర్పాటు చేశారు. మున్సిల్ అద్వర్యంలో 70 లక్షల నిదులు కేటాయించి అపరేషన్లు చేస్తున్నారు. ఇప్పటికి ఎన్ని చేశారో ఎవరికి తెలియదు.ఇప్పటికైనా సంభందిత అధికారులు స్పందించి జగిత్యాల జిల్లాలోని వీది, పిచ్చి కుక్కల బెడద నుండి చిన్నారులను, పెద్దలను, పశువులను, మేక, గొర్రెలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.



**భయం భయంగా రోడ్డు వెంట వెళ్లుతున్నాం**

**అయిల్నేని రంజిత్, జగిత్యాల**

ప్రతి రోజు వీది కుక్కలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గొల్లపల్లి రోడ్ స్మశానవాటిక ప్రాంతంలో బైపాస్ రోడ్డు నుండి ధర్మపురి రోడ్డు వరకు వీది కుక్కలు గుంపులు, గుంపులుగా ఉంటు మద్యాహ్నం వాహనాలకు అడ్డంగా రావడం, రాత్రి సమయంలో ద్వీచక్ర వాహనాల వెంట పడి తరుమడం వాహన దారులు కింద పడి పోవడం వారిని గాయ పరచడం జరుగుతుంది. అంతే కాకుండా చిన్న పిల్లలు రోడ్డు వెంట పోతుంటే వారిని గాయపరుచడం జరుగుతుంది. ప్రతి రోజు కుక్కలతో సహవాసం చేయడం జరుగుతుంది. వీటిని ఊరి చివర ప్రాంతాలకు తరలించాలని కుక్కల బెడద నుండి కాపాడాలని కోరుతున్నాను.

# రాజన్న ఆలయానికి కార్తీక శోభ





మొదటి పేజీ తరువాయి...

కార్తీక మాసం ప్రారంభం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. ఆలయ పుష్కరిణిలో భక్తులు స్నానాలు చేసి క్యూలైన్ల ద్వారా వేకువజాము నుంచే స్వామివారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. క్యూలైన్లలో దర్శనానికి 4గంటల సమయం పట్టింది. స్వామివారికి ఎంతో ప్రీతిపాత్రమైన కోడె మొక్కును భక్తులు చెల్లించుకున్నారు. నిత్య కల్యాణాలు, సత్యనారాయణ వ్రతాలలో పాల్గొన్నారు. ఆలయం ముందు రావి చెట్టు వద్ద మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో కార్తీక దీపాలను వెలిగించారు. కార్తీక మాసం మొదటి రోజే 50వేల పైచిలుకుభక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## ప్రజలు సమగ్ర కుటుంబ ఇంటింటి

# సర్వేలో స్వచ్ఛందంగా పాల్గొనాలి

మొదటి పేజీ తరువాయి...

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. అభిప్రాయాల సేకరణ కార్యక్రమం అనంతరం బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్ పాత్రికేయులతో మాట్లాడుతూ బృహత్తరమైన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని, సమగ్రంగా అన్ని కులాల వారు ఎంత మంది, ఏ స్థితిగతులలో ఉన్నారో తెలుసుకుంటుందని అన్నారు. బిసిలకే పరిమితం కాకుండా ఓసిలు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, సంచార జాతుల ఆర్థిక సామాజిక పరిస్థితి తెలుసుకునేందుకు ప్రయత్నం చేపట్టామని తెలిపారు. బిసి కమిషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో రాష్ట్ర బిసి, రవాణా వాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, డాక్టర్ సంజయ్, ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార , ప్రజాప్రతినిధులు రవీందర్, చెల్లా స్వరూప, పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతిక మొదలగు ప్రజా ప్రతినిధులు గెస్ట్‌హౌస్‌కు వచ్చి తమను కలిసి అబిప్రాయాలు తెలియజేశారని అన్నారు. కులాలకు సంబంధించిన జనాభా, జీవన స్థితిగతుల వివరాలను రాబోయే మూడు, నాలుగు రోజుల్లో ప్రారంభమయ్యే కులాల సర్వేలో స్పష్టంగా అందజేయాలని సూచించారు. ప్రజాబిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలు, డిమాండ్స్ నెరవేరాలంటే క్షేత్రస్థాయిలో జరిగే సర్వేలో క్రియాశీలకంగా పాల్గొనాలని, ఎన్యూమరేటర్లకు సహకరించి సమగ్ర సమాచారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్‌లు కోయ శ్రీ హర్ష, సందీప్ కుమార్ ఝా, బిసి కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మి, సంబంధిత అధికారులు తదితరులున్నారు.





# రోడ్డుపై లోడింగ్ తో ప్రయాణికులకు ఇక్కట్లు

**- కంట్లో నలత పడి గాయాలపాలు**

శంకరపట్నం, ప్రభాత వార్త:

శంకరపట్నం మండల పరిధిలోని ముత్తారం గ్రామంలో ప్రధాన రహదారిని ఆనుకోని ఓ రైస్ మిల్లును నిర్మించారు. రైస్‌మిల్ నిర్వాహకులు రోడ్డు వైపునకు ఊకగొట్టాలను నిర్మించి ఊక నిలువ చేస్తుండడంతో సరైన ఎత్తులో చుట్టూ ప్రహరీ లేక దారిన పోయే ప్రయాణికులకు కంటిలో నలుసు పడి ఇబ్బందులు నానా ఎదుర్కొవడమే కాకుండా రోడ్డుపై పడి గాయాల పాలు అవుతున్నారని గ్రామస్థులు తెలిపారు. అంతేకాకుండా ఊక ఉన్న చోట లోడింగ్ చేయకుండా ప్రధాన రహదారి పై లారీని పెట్టి దాంట్లో డోజర్ సహాయంతో లోడింగ్ చేస్తూ రోడ్డు పై ప్రయాణికులకు ఆటంకం కలిగిస్తున్నారు. అదే విధంగా లోడింగ్ సమయంలో రోడ్డు పై ప్రయాణిస్తున్న ప్రయాణికుల కళ్ళల్లో ఊక పడి ఇబ్బంది కలిగి బైకులతో రోడ్డు పై పడి గాయాలపాలైనట్లుగా సందర్భాలు ఉన్నాయని ప్రయాణికులు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా రైస్‌మిల్ నిర్వహిస్తున్న నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని పోలీసులు,



సివిల్ సప్లై అధికారులను గ్రామస్థులు, ప్రయాణికులు కోరుతున్నారు.

## నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి

**- మంథనిలో విషాదం**

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణానికి చెందిన మార్వాక రోహిత శనివారం హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందింది. ఉదయం ఇంటినుండి ఆఫీసుకు వెలుతున్న క్రమంలో తార్నాక వద్ద రోహిత ప్రయాణిస్తున్న స్కూటీని వెనుక వైపునుండి ఆర్టీసీ బస్సు ఢీకొనటంతో అక్కడికక్కడే మృతిచెందింది. కాగా లోహిత తండ్రి చిన్నతనంలోనే మృతిచెందాడు. తల్లి రెవెన్యూ శాఖలో డిటిగా విదులు నిర్వహిస్తున్నారు. కాగా ఈ సంఘటనతో మంథనిలో విషాదం నెలకొంది.

## పురుగుల మందు సేవించి వివాహిత ఆత్మహత్య

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ పంచాయతీ పరిధి అమరబాద్‌కు చెందిన బిస్కుల సమత (21) శుక్రవారం రాత్రి పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకుంది. భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలం మల్లారం గ్రామానికి చెందిన సమత అమరబాద్‌కు చెందిన బిస్కుల సంతోష్ 2022 సంవత్సరంలో ప్రేమ వివాహం చేసుకున్నారు. వారికి పది నెలల కొడుకు ఉన్నాడు. గత సంవత్సరం నుంచి బిస్కుల సంతోష్ వరకట్నం తీసుకు రావాలని సమత వేధింపులకు గురిచేయడంతో మనోవేదనకు గురైన సమత పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకుందని మృతురాలి తల్లి చేద లక్ష్మి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ముత్తారం ఎస్ఐ నరేష్ తెలిపారు.

## మైదంబండలో ఉరివేసుకొని యువకుని ఆత్మహత్య

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం మైదంబండ గ్రామానికి చెందిన బియ్యాని అజయ్ (24) అనే యువకుడు శుక్రవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అజయ్ ప్రేమించిన యువతికి ఆమె కుటుంబ సభ్యులకు పెళ్లి సంబంధాలు చూస్తున్నారని విషయం తెలుసుకొని మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని తండ్రి మొగిలి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ముత్తారం ఎస్ఐ నరేష్ తెలిపారు.

## ప్రభుత్వ విప్‌ను కలిసిన చందుర్తి మండల నాయిబ్రాహ్మణులు

చందుర్తి, ప్రబాతవార్త.

చందుర్తి మండల కేంద్రంలో మండల కుల సంఘానికి, కుల దైవానికి సంబంధించిన ఆలయం కోసం మండల కేంద్రంలో ప్రభుత్వ భూమి కేటాయించాలని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్‌ను నాయిబ్రాహ్మణ సంగం వేములవాడ నియోజక వర్గ అధ్యక్షులు కోరుట్ల రమేష్ ఆధ్వర్యంలో సంఘం సభ్యులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం చందుర్తి మండల గౌరవ అధ్యక్షులు ఒరగంటి దేవయ్య, మండల అధ్యక్షులు గంగిపల్లి మల్లేష్, ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, మండల సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## పిడిఎస్ బియ్యం పట్టివేత

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామం వద్ద పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలానికి చెందిన మోటం గణేష్, నీలుగొండ నంబయ్యలు ఆటోలో వీణవంక మండలంలో పలు గ్రామాల్లో తిరుగుతూ మూడు క్వింటాళ్ల రేషన్ బియ్యం ను కొనుగోలు చేస్తూ అక్రమంగా తరలిస్తుండగా ఆ వైపు పెట్రోలింగ్ కు వెళ్ళిన పోలీసులకు తారపడగా ఆ వ్యక్తులను విచారించగా ఎలాంటి అనుమతి లేకపోవడంతో పోలీస్ స్టేషన్ కు తరలించి ఆటోతో పాటు ఇద్దరి పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

## తుమ్మనపల్లి వద్ద లారీ బోల్తా

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామం వద్ద వరంగల్ - కరీంనగర్ రహదారిలో శుక్రవారం అర్ధరాత్రి లారీ బోల్తా పడింది. ఈ సంఘటనలో ఎవరికి గాయాలు కాలేదు. కాగా లారీ బోల్తా విషయం తెలయగానే హుజురాబాద్ టౌన్ సిఐ తిరుమల్ గౌడ్ తన సిబ్బందితో కలిసి హుటాహుటిన సంఘటన స్థలానికి వెళ్ళి పరిశీలించారు. అనంతరం రోడ్డు పై లారీ బోల్తా పడడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. దాంతో రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఇతర మార్గాల గుండా వాహనాలను తరలించి బోల్తా పడిన లారీని అక్కడి నుంచి తరలించారు.

## అక్రమ టేకు కలప పట్టివేత

చందుర్తి, ప్రబాతవార్త.



చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన టేకు కలపను శనివారం పట్టుకొని అటవీ శాఖ అధికారులకు అప్పగించినట్లు సిసిఎస్ ఎస్ఐ రవీందర్ నాయుడు తెలిపారు. మండలంలోని లింగంపేట గ్రామ శివారులోని పోలీసు అమరవీరుల స్థూపం వెనుక భాగంలో టేకు కలపను డంప్ చేసినట్లు సమాచారం అందడంతో శనివారం అక్కడికి వెళ్లి పరిశీలించగా, ఎనిమిది టేకు దుంగలు లభ్యం కావడంతో అటవీ శాఖ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు. బీట్ ఆఫీసర్ బాలకృష్ణ మాట్లాడుతూ పట్టుకున్న టేకు కలపను ఎల్లారెడ్డికి తరలించినట్లు తెలిపారు. కలప విలువ దాదాపు ఆరు వేల వరకు ఉంటుందని అన్నారు.

## అపహరణకు గురైన పుస్తెల అప్పగింత

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ గ్రామంలోని పోచమ్మ తల్లి దేవాలయంలో 03.07.2024న అమ్మవారి బంగారు పుస్తెలు అపహరణకు గురయ్యాయి. వాటిని దొంగిలించిన వారి నుంచి పోలీసులు రికవరీ చేసి స్థానిక సిరిసిల్ల న్యాయస్థానంలో అప్పగించగా, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బైరి రమేష్, మాజీ వార్డు మెంబర్, న్యాయవాది బొద్దుల రాజేష్ ప్రత్యేక చొరవతో అమ్మవారి బంగారు పెస్తలను కోర్టు నుంచి విడిపించి పోచమ్మ దేవాలయం పూజారి రాసమల్ల సుదర్శన్, గాజుల రవీందర్‌లకు శనివారం అందజేశారు. సహకరించిన పోలీసు వారికి, న్యాయవాది బొద్దుల రాజేష్‌కు ఇందిరమ్మ కాలనీ గ్రామ ప్రజల పక్షాన వారు ధన్యవాదాలు తెలిపారు.

## గుండె పోటుతో పారిశుద్ధ్య కార్మికుడు మృతి

**- కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో పారిశుద్ధ్య కార్మికునిగా కొనసాగుతున్న లింగం సోమయ్య గుండెపోటుతో శనివారం మృతి చెందాడు. గత కొన్ని సంవత్సరాల క్రితం సోమయ్య కొడుకు మృతి చెందాడు. సోమయ్య తంగళ్ళపల్లి పంచాయతీ పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికునిగా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. నిరుపేద కుటుంబం పెద్ద దిక్కును కొల్పోవడంతో ధీనస్థితిలో ఉందని, గుండెపోటుతో మృతి చెందిన సోమయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఈ సందర్భంగా పలువురు కోరారు.

## అనారోగ్యంతో దేవస్థానం మాజీ చైర్మన్ మృతి

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ జువ్వాడి సూర్యరావు (80) వృద్ధాప్య సమస్యలతో పాటు గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు. ధర్మపురి మండలం తిమ్మాపూర్ వాస్తవ్యలైన సూర్యారావు గతంలో తిమ్మాపూర్ గ్రామానికి సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహించారు. అలాగే మండల పరిషత్ ఉపాద్యాక్షులుగా పదవి బాధ్యతలు నిర్వహించడమే కాకుండా కాంగ్రెస్ పార్టీలో కీలకనేతగా వ్యవహరించారు. గత కొన్ని రోజుల నుండి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. సూర్యారావుకు బార్య, నలుగురు కూతుళ్లు ఉన్నారు.

# ఆధిపత్యం కోసం ఆరాటపడుతున్న నాయకులు

**- ఇందిరమ్మ కమిటీలో ఎవరెవరి పేర్లు ఉన్నాయి...?**

**- ఉత్కంఠగా ఎదురుచూస్తున్న బీర్‌పూర్ మండల ప్రజలు**

బీర్‌పూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలో రాజకీయం రసవత్తరంగా సాగుతుందని నాయకులందరూ ఒకే పార్టీలో ఉండడంతో ఇందిరమ్మ కమిటీలో ఎవరి పేర్లు ఉంటాయో అని ప్రజలు చర్చించుకుంటున్నారు.వివరాల్లోకి వెళితే ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇండ్లు అందించడానికి ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి కమిటీలు వేస్తున్న సంగతి తెలిసిందే.ఇందులో ఒకే పార్టీ ఉన్నప్పటికీ రెండు వర్గాలు ఉండటంతో వారంతా ఐక్యంగా ఉండలేక ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఎవరికి నచ్చిన పేర్లు వారు ఇందిరమ్మ కమిటీలకు సిఫారసు చేస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు.ఈ కమిటీలలో ఎవరెవరి పేర్లు ఉంటాయోనని ప్రజలు నాయకులు విపరీతంగా చర్చించుకుంటున్నారు.

**నాయకులలోనూ అయోమయం..**

పైకి గంభీరంగా పలుకుతున్నప్పటికీ నాయకులు కూడా అయోమయంతో ఉన్నారని తాము చెప్పిన వారి పేర్లు కమిటీలలో ఉంటాయో ఉండవని చర్చించుకుంటున్నారని ప్రజల్లో జరుగుతున్న చర్చ.

**ఇందిరమ్మ కమిటీలలో విచిత్రం..**

ఇందిరమ్మ కమిటీల కోసం రెండు వర్గాలు మాత్రమే ఉన్నాయనుకుంటే కొన్ని కొన్ని గ్రామాల్లో ఒకటి నుంచి మూడు నాలుగు వర్గాల వరకు నాయకులు పంతానికి పోయి ఎవరికి వారు వారి సొంత లిస్టులు పంపించినారని ప్రజలు చర్చించుకుంటున్నారు. అసలే ఒక పార్టీలో రెండు వర్గాలు అంటే ఇంకా ఒక ఊరిలో మూడు నాలుగు వర్గాలు ఇందులో ఇందిరమ్మ కమిటీలో ఉండే వారెవరు ఎవరి పేర్లు ఉంటాయి,అని ఉత్కంఠతో బీర్‌పూర్ మండల ప్రజలు చర్చించుకుంటూ ఎదురుచూస్తున్నారు.

# వైభవోపేతంగా సామూహిక కార్తీక దీపోత్సవం

వేములవాడ, ప్రబాతవార్త.

కార్తీక మాసం సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలోని కళా వేదిక ప్రాంగణంలో సుహాసినీలచే సాయంత్రం 6గంటల నుంచి రాత్రి 8గంటల వరకు సామూహిక కార్తీక దీపోత్స వం వైభవోపేతంగా నిర్వహించారు. సామూహిక కార్తీక దీపోత్స వం కార్యక్రమానికిమొదటగా ఆలయ ఈవో కె.వినోద్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానాచారి అప్పాల బీమాశంకర , ఏఈఓ గజ్వెల్లి రమేష్‌బాబు, ఆలయ పర్యవేక్షకులు వరి నర్స య్య, ఆలయ ఉద్యోగులున్నారు.

**ఆలయంలో కార్తీక ఆకాశ దీపం..**

కార్తీక మాసం మొదటి రోజు సందర్భంగా రాజన్న ఆలయంలో ఆలయ అర్చకుల వేదమంత్రోచ్చరణల నడుమ కార్తీక దీపాన్ని వెలిగించి ప్రదోషకాలంలో గండదీపంపై ఉంచారు. మనిషిలోని అజ్ఞానాన్ని తొలగించి, జ్ఞానాన్ని ప్రసాదించడం కోసం ఈ దీపం వెలిగిస్తారని ఆలయ స్థానాచారి అప్పాల బీమాశంకర్, నమిల కొండ రాజేశ్వర శర్మ అన్నారు. ప్రతి దేవాలయంలో ఈ దీపానిన



వెలిగిస్తారని, కార్తీక మాసంలో దీపానికి ప్రత్యేకత ఉందని అన్నారు. ఆ దీపం అంతటా వెలుగు కనిపించింది. ఈ ఆకాశ దీపం గండదీంపై ఉంచడంతో కార్తీక మాసం మొత్తం ఉంటుందని ఆలయ అర్చకులు పేర్కొన్నారు.

# కటింగ్ లేకుండా ప్రతి గింజకు మద్ధతు ధర చెల్లిస్తాం

**- ఎమ్మెల్యే విజయ రమణారావు**

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



వడ్ల కంటింగ్ లేకుండా ప్రతి గింజకు మద్ధతు ధర చెల్లిస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు అన్నారు. మండలంలోని నరసయ్యపల్లి, బొంతకుంటపల్లి, గర్రెపల్లి, భూపతిపూర్, ఐతరాజ్‌పల్లి, దుబ్బపల్లి గ్రామాల్లో సింగల్ విండో, ఐకెపిల ద్వారా ఏర్పాటు చేసి వడ్ల కొనుగోలు సెంటర్లను శనివారం స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎలాంటి వడ్ల కటింగ్‌లు లేకుండా ధాన్యం కొనుగోలు చేయించే బాధ్యత తనదని అన్నారు. ప్రతి గింజకు మద్ధతు ధర చెల్లించి వడ్లను కొనుగోలు చేయడం జరుగుతుందని, సన్న వడ్లు వేసుకోమని చెప్పి రైతులను దివాలా తీయించింది బిఆర్ఎస్ కాదా అని ఆయన విమర్శించారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఏక కాలంలో రైతులకు రూ.2లక్షల రుణ మాఫీ చేయడం జరిగిందని వివరించారు. అలాగే సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.5వందల చొప్పున బోనస్ చెల్లించడం జరుగుతుందని అన్నారు. ఎన్ని క్వింటాళ్ల సన్న వడ్లు అమ్మితే రైతులకు పరిమితి లేకుండా క్వింటాల్‌కు 500 చొప్పున బోనస్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. నాణ్యమైన నిర్ణీత తేమతో కూడిన వడ్లను తీసుకు వచ్చే బాధ్యత రైతులదని అన్నారు. సెంటర్లలో వడ్లను కాంట వేసిన అనంతరం రైతులు రశీదులు తీసుకువాలని అన్నారు. సెంటర్ల ఇన్‌ఛార్జిలు ఇలాంటి తేడాలు లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు. రైతులకు ఎక్కడ మోసం జరిగిన సహించేది లేదని స్పష్టం చేశారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు వడ్ల కట్టింగ్ పేరిట రైతులను నిలువునా ముంచారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగల్ విండో చైర్మన్, డైరెక్టర్లు, మార్కెట్ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులున్నారు.

## కులగణనలో విఓఎలకు అవకాశం ఇవ్వాలి

కేసముద్రం, నవంబర్ 2, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కులగణన కార్యక్రమంలో ఐకెపి విఓఎలకు కూడా అవకాశం కల్పించి ఆర్థికంగా ఆదుకోవాలని విఓఎల సంఘం మండల అధ్యక్షుడు భూక్య నెహ్రూనాయక్ విజ్ఞప్తి చేసారు. కులు గణనలో పాల్గొనే వారికి ఇచ్చే పారితోషికాన్ని విఓఎలకు కూడా ఇస్తే తమ కుటుంబాలు ఆనందం వ్యక్తం చేస్తాయన్నారు. విఓఎలకు పెండింగ్ వేతనాలు చెల్లించడంతో పాటు ప్రతినెల క్రమం తప్పకుండా వేతనాలు అందే విధంగా చర్యలు తీసుకున్న మంత్రి సీతక్కకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. మంత్రితో చర్చల సందర్భంగా ఇందిరమ్మ ప్రభుత్వంలో విఓఎలకు తగిన న్యాయం జరుగుతుందని హామీ ఇవ్వడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేసారు. విఓఎల సమస్యల పరిష్కారం కొరకు సిఎంతో చర్చించి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చిన మంత్రికి, వేతనాల చెల్లింపు ప్రక్రియ చేపట్టిన ప్రభుత్వానికి విఓఎల పక్షాన ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు దొడ్డ అనసూయ, కళావతి, సుశీల, రజిత, శ్రీకన్య, సంధ్య, కవిత, లావణ్య పాల్గొన్నారు.

## గురుకులంలో సిఎం ఫ్లెక్సీకి పాలాభిషేకం

గూడూరు, నవంబర్ 2, ప్రభాతవార్త

వసతిగృహాలు, గురుకులాల విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేయడం పట్ల మండలంలోని దామరవంచలో నిర్వహిస్తున్న గిరిజన గురుకుల విద్యాలయం అద్యాపక, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు హర్షం వ్యక్తం చేసారు. ఈమేరకు శనివారం ఆ గురుకులం ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టీ విక్రమార్కమల్లు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు ప్రకటించారు. వసతిగృహాలు, గురుకులాల్లో చదువుకునే ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల విద్యార్థులకు, కళాశాల విద్యార్థులకు వేరువేరుగా మెస్‌చార్జీల పెంపు చేపట్టడం జరిగిందని, ఈనెల 1 నుండే కొత్త మెస్‌చార్జీలు అమల్లోకి వచ్చాయని గురుకులం ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాల నివారణపై సాంస్కృతిక సారధుల కళా ప్రదర్శన

బోయినిపల్లి, ప్రభాత వార్త:




బోయినిపల్లి మండలం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో బోయినిపల్లి మండలం మల్లాపూర్ గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళా బృందం కళా ప్రదర్శన ఇచ్చారు. డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలకు యువకులు బానిస కావద్దని, మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితాలు నాశనం అవుతాయని, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, పాట, మాట ద్వారా చక్కని కళా ప్రదర్శన ఇచ్చారు. అదే విధంగా గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు కూడా గ్రామపంచాయతీ సిబ్బందికి తడి, పొడి చెత్తను వేరువేరు చేసి గ్రామపంచాయతీ సిబ్బందికి అందించాలని, అదే విధంగా పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల పై చక్కని పాటలు పాడి ప్రజలను చైతన్య పరిచారు. అదే విధంగా సీజనల్ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. స్వచ్ఛదనం, పచ్చదనం పై గ్రామ ప్రజలకు పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి వేములవాడ టీం లీడర్ పొత్తూరి రాజు, కళాకారులు గడ్డం దేవయ్య, పూడూరు సంజీవ్, అంతర్పుల శిరీష, మల్లాపూర్ గ్రామ కార్యదర్శి మహేందర్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.... బల్మూరి వెంకట్ హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీగా ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీని బలోపేతానికి ఎంతగానో కృషి చేశారని, ఆయన మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆరోగ్యంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగాడి రాజిరెడ్డి, మందల అనిల్ రెడ్డి, శీలం సురేందర్ రెడ్డి, నల్లగోని వీరయ్య, గుట్టం సమ్మిరెడ్డి, పినరెడ్డి గోపాల రెడ్డి, అల్లం రవి, మందల గట్టయ్య, అన్వర్ పాషా, తాటికంటి తిరుపతి, సుకాసి యాదగిరి, మోహన్ రెడ్డి, వెంకన్న, కండే మహేందర్, గురువయ్య పాల్గొన్నారు.

## రేపు పారా లీగల్ వాలంటీర్ల సమావేశం

ప్రభాతవార్త- సుబేదారి:

వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా శిక్షణ పొందిన పారాలీగల్ వాలంటీర్ల సమావేశం సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వహిస్తున్నట్లు సంస్థ కార్యదర్శి ఎం.సాయికుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. వరంగల్ న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో గ్రామాలలో కానీ, కమ్యూనిటీ సెంటర్లలో గాని వివిధ న్యాయ సేవలను అందించటానికి వాలంటీర్లను వినియోగించనున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే శిక్షన పొందిన వాలంటీర్లకు జారీ చేసిన గుర్తింపు కార్డులను జారీ చేయనున్నారు. దీనికి గాను సోమవారం సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున ఈ సారికే శిక్షన పొందిన వాలంటీర్లు వారి పాస్‌పోర్టు సైజ్ ఫోటోతో సహా సోమవారం సమావేశానికి హాజరు కావాలని కోరారు.

# శిథిలావస్థలో ప్రభుత్వ పాఠశాల టెంపరరీ వంటశాల నిర్మాణం

### మరమ్మత్తుల దాతల కోసం ఎదురుచూపు

బీర్‌పూర్,ప్రభాతవార్త :




జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ పాఠశాలలో విద్యార్థులకు వంట చేసే తాత్కాలిక నిర్మాణ షెడ్డు శిథిలావస్థలో ఉండి ఇబ్బందులు ఎదురవుతున్నాయి.పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండటానికి పర్మినెంట్ వంటశాల పాఠశాలకు అందుబాటులో లేదు.అయినప్పటికీ పురాతన స్టేజీపైన టెంపరరీగా విద్యార్థులకు వంటలు వండటానికి ఉపయోగిస్తున్నారు.ప్రస్తుతం ఆ టెంపరరీ వంటచేసే స్థలం కూడా పైనున్న రేకులు, శిథిలావస్థకు చేరి వర్షాలు పడినప్పుడు వర్షం నీరు కారణం చెత్తాచెదారం పై నుండి వంట చేసేటప్పుడు ఆహారంలో పడుతున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. గతంలో పాఠశాలకు వంటశాల నిర్మాణం కోసం ప్రభుత్వం నుండి నిధులు వచ్చినప్పటికీ స్థలం లేకపోవడం కారణంతో సరైన సమయంలో వంటశాల నిర్మాణం చేయకపోవడం వలన నిర్మాణం జరగలేదని తెలిపారు.ఏదో విధంగా టెంపరరీ వంటశాలలో వంటలు ఏర్పాటు చేస్తుంటే అది కూడా శిథిలావస్థకు చేరి చాలా ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నట్లు తెలిపారు.ఈ విషయమై ప్రధానోపాధ్యాయులు భాస్కర్‌రెడ్డి వివరణ కోరగా తను వచ్చినప్పటి నుండి వంట శాల లేకపోవడం వలన ఉన్న టెంపరరీ నిర్మాణాన్ని మరమ్మత్తులు చేపించి ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. వంటశాల కూడా



పూర్తిగా ధ్వంసం అయిందని, వంట శాల నిర్మాణం గురించి తనపై అధికారులకు తెలియజేసినట్లు తెలిపారు.

### దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్న పాఠశాల విద్యార్థులు

ప్రభుత్వ పాఠశాలలో వంటశాల లేక అవస్థ పడుతున్న విద్యార్థులు ఎవరైనా సహృదయంతో మరమ్మత్తులు చేపించకపోతారని దాతలు కోసం ఎదురు చూస్తున్నారు.గ్రామంలో ఉన్న పెద్దలు లేక మండలంలో ఉన్న పెద్దలు ఎవరైనా సామాజిక సేవకులు వ్యాపారస్తులు మంచి మనసున్న యువత ఎవరైనా దాతలు గొప్ప మనస్సు చేసుకొని వంటశాల నిర్మాణం కోసం పర్మినెంట్ వీలుకాకుంటే ప్రస్తుతం ఉన్న టెంపరరీ వంటశాల పైన రేకులు మరమ్మత్తులు చేపించి వేస్తే విద్యార్థులకు గొప్ప మేలు చేసిన వారు పాఠశాలకు గొప్ప సహాయకులుగా ఉన్నవారు అవుతారని విద్యార్థులు,తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

# వృద్ధాప్యంలో దంత సమస్యలకు ఆధునిక పరిష్కారం

### సీనియర్ దంత వైద్య నిపుణులు, ఇంప్లాంటాలజీస్ట్ డా.హరివిక్రమ్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

వృద్యాప్యంలో దంత సమస్యలు తీవ్ర దృప్రభావాన్ని చూపుతాయని జగిత్యాల జిల్లా కేంద్రంలోని అభిషేక్ సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల సీనియర్ దంత వైద్య నిపుణులు ఇంప్లాంటాలజిస్ట్ డాక్టర్ హరి విక్రమ్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ కార్యాలయంలో సీనియర్ సిటిజెన్లకు దంత సమస్యలు పరిష్కారంపై డాక్టర్ హరి విక్రమ్ అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో 65 ఏళ్ల దాటిన వారిలో పూర్తిగా దంతాలు కోల్పోయే వారు సుమారు 30 నుండి 40 శాతం మంది వరకు ఉంటారని పేర్కొన్నారు.నోటి ఆరోగ్య సంరక్షణను నిర్లక్ష్యం చేస్తే దంతాలు త్వరగా ఊడిపోతాయన్నారు.వృద్ధాప్యంలో ఎదురవుతున్న దంత సమస్యలకు ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో పరిష్కారం లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్



జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్ముల ప్రకాష్‌రావు,ఉపాధ్యాక్షులు బొల్లం విజయ్,పిసి హన్మంత్‌రెడ్డి, ఎండి యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల అశోక్‌కుమార్, కొయ్యడ సత్యనారాయణ,సంయుక్త కార్యదర్శులు దిండిగాల విఠల్,రాజ్‌గోపాల్‌చారి, కోరుట్ల, మెట్‌పల్లి,జగిత్యాల డివిజన్,అధ్యక్షులు మండల,గ్రామ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అమ్మాజీ డ్రెస్సెస్ నిర్వహకున్ని పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల టవర్ సర్కిల్‌లో గురువారం రాత్రి అగ్ని ప్రమాదానికి గురై అమ్మాజీ రెడీమేడ్ దుస్తుల దుకాణం దగ్ధం కాగా,విషయం తెలుసుకున్న కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా బాధితుడు ప్రసాద్‌ను ఎమ్మెల్సీ పరామర్శించి అగ్ని ప్రమాదానికి గల కారణాలు,నష్టాన్ని తెలుసుకున్నారు.డ్రెస్సెస్ నిర్వాహకుడు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి నష్టాన్ని వివరించారు.20 సంవత్సరాల కష్టం 25 నిమిషాల్లో బూడిద అయిపోయిందని వాపోయారు.ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చానని డ్రెస్సెస్ నిర్వాహకుడు తెలిపారు.అయితే ఘటన బాధకరమని ప్రసాద్ కష్టం తనకు తెలుసని ఎమ్మెల్సీ అన్నారు.ప్రభుత్వ పరమైన ఏ సహాయం అయినా తాను తోడుంటానని కుటుంబానికి భరోసా ఇచ్చారు.కాంగ్రెస్‌నాయకుడు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దుర్గయ్య,కమాటాల శ్రీనివాస్,గాజుల రాజేంధర్,రేపల్లె హరి,కొక్కుల గంగాధర్‌లు ఎమ్మెల్సీ వెంట ఉన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం పలు రూరల్ గ్రామాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు తమ ధాన్యాన్ని అమ్మి మద్దతు ధర పొందాలని ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్ల గ్రామ సమాఖ్య సభ్యులు చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్ అన్నారు. శనివారం జగిత్యాల రూరల్ మండలం తిమ్మాపూర్‌లో ఏర్పాటు చేసిన ఐకెపి వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.కల్లెడలో ప్యాక్స్ చైర్మన్ సందీప్ రావు అనంతారంలో ఎపియం వి.గంగాధర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

# అమ్మాజీ డ్రెస్ యాజమాన్యాన్ని పరామర్శించిన మున్సిపల్ చైర్‌పర్సన్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలో ఇటీవల అగ్ని ప్రమాదానికి గురైన కస్తూరి స్ట్రీట్ అమ్మాజీ డ్రెస్ మెటీరియల్ యాజమాన్యాన్ని జగిత్యాల మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి-లక్ష్మణ్ శనివారం ప్రారంభించారు.

## జగిత్యాల వార్త



# అమ్మ పేరుతో చెట్టు అందరి బాధ్యత

గొల్లపల్లి,ప్రభాతవార్త :



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రతి వ్యక్తి అమ్మ పేరుతో ఒక చెట్టు నాటాలని జిల్లా యూత్ అధికారి రాంబాబు పిలుపునిచ్చారు.గొల్లపల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ఆవరణలో నెహ్రూ యువ కేంద్రం,ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమ్మ పేరుతో ఒక చెట్టు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన రాంబాబు మొక్కలు నాటారు.అనంతరం వారు మాట్లాడుతూ అమ్మ పేరుతో ఒక చెట్టు నాటి పర్యావరణాన్ని కాపాడాలని భూమిని రక్షించండి.ప్రాణాలను రక్షించండి,మన గ్రహాన్ని రక్షించండి,మన భవిష్యత్తును కాపాడుకోండి అని నినాదాలు ఇచ్చారు.చైల్డ్ మ్యారేజ్ కో డైరెక్టర్ భూమేష్,మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రవికుమార్,పాల్గొని చెట్లు నాటారు.ఈ కార్యక్రమంలో వాలంటరీ మారం గణేష్,యూత్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఎల్‌వోసి రూ.1 లక్ష సాయం అందించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలం టిఆర్‌నగర్‌కు చెందిన చిట్యాల మురళీ తుంటి ఎముక సంబంధిత సమస్యతో బాధపడుతుండగా వారి ఆరోగ్య పరిస్థితిని ఆర్థిక స్థితిని స్థానిక కౌన్సిలర్ చాంద్‌పాషా జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ దృష్టికి తీసుకురాగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నిమ్స్‌లో శస్త్ర చికిత్స నిమిత్తం 1 లక్ష రూపాయల ఎల్‌వోసిని మురళీకి అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.ఎల్‌వోసి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కి మురళీ వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చాంద్‌పాషా తదితరులు ఉన్నారు.

# ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ మంత్రి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

మాజీ మంత్రి కరీంనగర్ శాసన సభ్యులు గంగుల కమలాకర్ తల్లి గంగుల లక్ష్మినర్సమ్మ గత నెల 22వ తేదిన స్వర్గస్తులు అయినారు.శనివారం వారి దశదినకర్మ కరీంనగర్‌లోని కె.ఎల్ఎస్ కన్వెన్షన్‌లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జి.రాజేశంగౌడ్,కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్,లోక్ జనశక్తి పార్టీ తెలంగాణ అధ్యక్షులు వికాస్,గంగుల లక్ష్మినర్సమ్మ,చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



మల్లాపూర్, ప్రభాతవార్త :

మల్లాపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో గారి కార్యాలయంలో మల్లాపూర్ మండలానికి సంబంధించిన 11,92,500/- (పదకొండు లక్షల తొంబై రెండు వేల ఐదు వందల రూపాయల) విలువగల 41 సీఎంఆర్ఎఫ్

చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కాటిపెల్లి సరోజన ఆదిరెడ్డి, మాజీ సర్పంచులు శ్రీనివాస్, గోవింద్ నాయక్, నాగరాజు, మాజీ ఎంపీటీసీలు బిట్ల నరేష్, శ్రీనివాస్, నగేష్,ఓశ సత్తమ్మ, రాజారెడ్డి, నాయకులు శరత్ గౌడ్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# వీడని బోనస్ చిక్కుముడి

పాలకుర్తి, ప్రభాత వార్త:



కేశోరాం సిమెంట్ కంపెనీ కార్మికులకు సంబంధించిన దీపావళి బోనస్ చిక్కుముడి ఇంకా వీడలేదు. త్వరలో జరిగే తదుపరి చర్చల్లో సమస్య అవకాశాలు కొలిక్కి వచ్చే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తుంది. దీపావళికి ముందరనే కార్మికులకు యాజమాన్యం ప్రతి సంవత్సరం బోనస్ ఇవ్వటం ఆనవాయితీగా వస్తుంది. కానీ యాజమాన్య మార్పువల్ల జాప్యం తలెత్తింది. గతంలో ఇస్తున్న మాదిరిగానే కార్మికులకు బోనస్ ఇవ్వాలని యూనియన్ అధ్యక్షుడు భయ్యపు మనోహర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దాడి మహేష్ డిమాండ్ చేస్తుండగా యాజమాన్యం మాత్రం కంపెనీ పరిస్థితిని దృష్టిలో పెట్టుకోని సహకరించాలని యూనియన్ నాయకత్వాన్ని కోరడం జరుగుతుంది. అయితే యూనియన్ మాత్రం గతంలో బోనస్ ఎప్పుడు ఇచ్చిన కర్ణాటక రాష్ట్రంలోని వాసవదత్త సిమెంట్ కంపెనీలో అమలు జరుగుతున్నట్టుగా ఇవ్వడం జరిగిందని, ఇప్పుడు కూడా అదే పద్ధతిని కొనసాగించాలని యూనియన్ నాయకులు భీష్మించుకోని కూర్చుకున్నారు. యాజమాన్యం మాత్రం తొలి విడతగా పర్మనెంట్ కార్మికులకు, ఇటు కాంట్రాక్ట్ కార్మికులకు 16500 రూపాయలు వారి వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడం జరిగింది. ఇది కార్మికులకు పండగ ముందర కొంత ఊరట ఇచ్చినప్పటికి పాత పద్ధతి అమలు కొరకు ఎదురుచూస్తున్నారు. ఈ దశలో యూనియన్ నాయకత్వం స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్‌సింగ్, మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. మరోవైపు కంపెనీలో పనిచేసే కార్మికులంతా ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ కు టాప్ మేనేజ్‌మెంట్ అధికారులతో పరిచయాలు ఉన్న కారణంగా సమస్య పరిష్కారంలో ఆయన పెద్దన్న పాత్ర పోషించాలని కార్మికులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు యూనియన్ అధ్యక్షులు మనోహర్ రెడ్డి మాత్రం బోనస్ విషయంలో ధీమా వ్యక్తం చేస్తున్నారు. మక్కాన్‌సింగ్, శ్రీధర్ బాబు ఆశీస్సులతో కార్మికులకు మెరుగైన విధంగా బోనస్ ఉంటుందని పేర్కొన్నారు. ఈనెల 4న కంపెనీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అభయ్ దాదిచ్ నేతృత్వంలో జరిగే సమావేశంలో సమస్య పరిష్కారం అయ్యే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. అయితే గత 15 రోజుల నుండి జరుగుతున్న చర్చల వల్ల యాజమాన్యం పునర్ ఆలోచన చేసి తన పట్టులో కొంత సడలింపు ఇచ్చినట్టు సమాచారం. ఇది ఇలా ఉండగా కౌశిక హరి, మాదాసు శ్రీనివాస్ నాయకత్వంలో ఉన్న కాంట్రాక్ట్ యూనియన్ మాత్రం వేచి చూసే ధోరణితో కొనసాగుతుంది.

# కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన ఎంపీ అరవింద్

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



బీజేపీ కార్యకర్తల కుటుంబాలను నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ శనివారం పట్టణంలోని మర్రి పోచయ్య, సెంకెట విజయ్, గడ్డం మల్లేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు అండగా ఉంటానని అన్నారు. ఆయన వెంట పల్లె గంగారెడ్డి, బొడ్ల రమేష్, సుఖేందర్‌గౌడ్, దొనికెల నవీన్, డాక్టర్ రఘు, యాదగిరి బాబు, సురేందర్‌రెడ్డి, ముత్యాల వెంకట్‌రెడ్డి, వడ్డెపల్లి శ్రీను, చింతల శ్రీకర్‌గౌడ్, లోలపు అనిల్, బొడ్ల గౌతం, దొంతుల చినరాజు తదితరులు పాల్గొన్నారు.

# భీంపెల్లిలో నేడు ఉచిత మెగా హెల్త్ క్యాంప్

కమలాపూర్, ప్రభాత వార్త:

ఆదివారం కమలాపూర్ మండలం భీంపెల్లి గ్రామంలోని జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో డాక్టర్ నేరెళ్ళ దామోదర్ ఆధ్వర్యంలో ఉచిత మోగా హెల్త్ క్యాంపు నిర్వహించబడును. జడ్‌పిహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో ఉదయం 9 గంటల నుండి 5 గంటల వరకు నిర్వహిస్తుండగా అన్ని రకాల పరీక్షలు ఉచితంగా చేయబడునని, ఈ వైద్య శిబిరానికి సీనియర్ డాక్టర్లు అమెరికా డాక్టర్లచే శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కావున మండల ప్రజలు, స్థానికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని తమ ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

# క్రీడాకారులకు టీ షర్ట్‌ల అందజేత

మల్యాల, ప్రభాత వార్త:



చొప్పదండి నియోజకవర్గంలోని రామడుగు మండలంలో జరుగుతున్న నియోజకవర్గ క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొనేందుకు వెళ్తున్న మల్యాల కు చెందిన పలువురు క్రికెట్ క్రీడాకారులకు శనివారం మండలంలోని బలవంతపూర్ కు చెందిన ఎమ్మెల్యే సత్యం, సైనికుడు నక్క అనిల్ టీ షర్టులను అందజేశారు. టోర్నమెంట్ లో విజయం సాధించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.

# ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్‌ను పరామర్శించిన నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అనారోగ్యంతో బాధ పడుతూ గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, శనివారం ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ శనివారం పరామర్శించచారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్, కోశాధికారి ఎస్.వెంకట్ రెడ్డి, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ ఉన్నారు.



## మెట్‌పల్లి వార్త

ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

# కరీంనగర్ రీజినల్ స్పోర్ట్స్ స్కూల్‌ను ఇంటర్మీడియట్ ఏర్పాటు చేయాలి

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:



కరీంనగర్ అంబేద్కర్ స్టేడియం నిర్వహిస్తున్న యోగా పోటీలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కరీంనగర్ కలెక్టర్ ప్రమీల సత్పతి రీజినల్ స్పోర్ట్స్ స్కూల్ ప్రస్తుతం పదవ తరగతి వరకు మాత్రమే ఉండటం వలన భవిష్యత్తులో స్పోర్ట్స్ స్కూల్‌లో చదువుతున్న పిల్లలకు ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉన్నందున కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్ తల్లిదండ్రులు కలెక్టర్ కలిసి కరీంనగర్ రీజినల్ స్పోర్ట్స్ స్కూల్‌ను ఇంటర్మీడియట్ వరకు ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోరుమంతుల సురేందర్, పొలాస రమేష్, నాయిశెట్టి రఘు, నాయిశెట్టి జైకిసాన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలి

మెట్‌పల్లి, ప్రభాతవార్త :



పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్‌వై నాయకలు ఒజ్జెల శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొని మెట్‌పల్లి తహశీల్దార్ శ్రీనివాస్‌కు శనివారం తహశీల్దార్ కార్యాలయంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఉమేష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ని సన్మానించిన మైనార్టీ నాయకులు

జమ్మికుంట, ప్రభాత వార్త:



ఇటీవల నూతనంగా నియామకమైన కరీంనగర్ జిల్లా గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గా నియామకమైన సత్తు మల్లేశంను జిల్లా పరిషత్ మాజీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ శుక్రుద్దీన్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైశాల మాజీ సర్పంచ్ గాదె శంకర్, చొప్పదండి మార్కెట్ కమిటి డైరెక్టర్ జక్కుల బాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దొమ్మట శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వేలైన్ పక్కన రహదారి వేసేలా కృషి చేయాలి

**- మధ్య తరగతి ప్రజలు భూములు కోల్పోకుండా బండి సంజయ్ చర్యలు చేపట్టాలి**
**- కరీంనగర్ మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్**

సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 02, ప్రభాతవార్త ః



రైల్వేలైన్ పక్కన జాతీయ రహదారి నిర్మించేలా కేంద్ర హోం శాఖ సహయ మంత్రి బండి సంజయ్ కృషి చేయాలని కరీంనగర్ మాజీ ఎంపి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వినోద్ కుమార్ మాట్లాడుతూ 365 జాతీయ రహదారి సూర్యాపేట నుంచి దుద్దేడ వరకు ఉండేదని దుద్దెడ నుంచి సిరిసిల్ల మీదుగా కోరుట్ల వరకు రహదారి విస్తరించాలని గతంలో ప్రతిపాదించడం జరిగిందన్నారు. జాతీయ రహదారి కోరుట్ల నుంచి దుద్దెడ వరకు వెన్నుపూసలాగా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రతిపాదించామని తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తిట్ల పురాణం బంద్ చేసి జాతీయ రహదారి విస్తరణ కోసం కృషి చేయాలని కోరారు. సిరిసిల్ల నుంచి పాములాగా రహదారి నిర్మించనున్నారని దానిని విరమించి నేరుగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ రహదారి నిర్మాణంలో సిరిసిల్లలో ఉన్న మధ్య తరగతి ప్రజల భూములు కోల్పోతున్నారని రైల్వేలైన్ పక్కనుంచి రహదారి నిర్మించేలా బండి కృషి చేయలన్నారు. రాజమండ్రిలో ఉన్న మాదిరిగా తెలంగాణలో రైల్వే కం బ్రిడ్జి రహదారి నిర్మాణం చేయాలని వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి తెలంగాణకు రైల్వేలో చాలా అన్యాయం జరిగిందని వినోద్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ నుంచి విజయవాడ, ఆర్మూర్ నుంచి జగదేవ్‌పూర్ వరకు రెండు రహదారులు రావడం జరుగుతుందని ఈ రహదారులు విస్తరించేలా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో బండి సంజయ్ మాట్లాడి కృషి చేయలన్నారు. రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న వారికి రెట్టింపు పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా బిఆర్ఎస్ అద్యక్షుడు తోట ఆగయ్య, కెడిసిసి అధ్యక్షులు కొండూరి రవీందర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి, సెస్ చైర్మన్ చిక్కాల రామరావు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడూరి ప్రవీణ్, బొల్లి రామ్మోహన్, తుల ఉమ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ముందు ధర్నాను విజయవంతం చేయండి

**- ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు పంతం రవి**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

జిల్లాలోని హామాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 7న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు పంతం రవి పిలుపునిచ్చారు. ఈ మేరకు హమాలీ కార్మికుల సమస్యల కరపత్రాన్ని శనివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుకూలంగా వేతనాలు చెల్లించాలని, పని ప్రదేశంలో ప్రభుత్వం చెప్పే విధంగా మౌళిక సదుపాయాలు కల్పించాలని, తాడుమావుల ప్రతితనుకు 60 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ ధర్నా చేపడుతున్నటుల తెలిపారు. హమాలీ కార్మికుల పెద్ద సంఖ్యలో కలెక్టరేట్ ముందు ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు వేణు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సోమ నాగరాజు, హమాలీ కార్మిక సంఘం నాయకులు బచ్చుపల్లి శంకర్, బర్ల శ్రీనివాస్, బట్టు మల్లయ్య, కోట శంకర్, బర్ల రాజయ్య తదితరులున్నారు.



# కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిల్వ చేసేందుకు చర్యలు

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - ధాన్యం నిల్వకు అనుకూలంగా ఉన్న గోదాంల పరిశీలన**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



జిల్లాలోని రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని అప్పెరల్ పార్క్ గోదాంలలో నిల్వ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అధికారులకు సూచించారు. శనివారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రాజన్న సిరిసిల్ల జిల్లాలో ధాన్యం నిల్వ చేసేందుకు అనుకూలంగా ఉన్న గోదాంలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల వద్ద నుంచి ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని భద్రపరిచేందుకు ఇంటర్మీటియట్ గోదాంలను పరిశీలించామని, కొనుగోలు చేసిన ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ అప్పెరల్ పార్క్ గోదాంలలో 3లక్షల మెట్రిక్ టన్నులకు పైబడి నిలువ చేసే సామర్థ్యం కలదని తెలిపారు.

## చిరంజీవి సతీమణిని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గౌరిశెట్టి చిరంజీవి సతీమణికి ఇటీవల గుండె సంబంధిత శస్త్ర చికిత్స కాగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.వెంట వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్ కుసరి అనిల్,కోలగాని సత్యం తదితరులు ఉన్నారు.

## నూతన ఉపాధ్యాయులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో పలు పాఠశాలల్లో నూతనంగా జాయిన్ అయిన టువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఎంఈవో, నాగ భూషణం ఆధ్వర్యంలో ఓరియంటేషన్ ఒకరోజు ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.నూతనంగా చేరినటువంటి ఉపాధ్యాయులు విద్యా ర్థులతో మెలగాల్సిన విధి విధానాలు పాఠశాలల్లో పాటించాల్సిన పద్దతులు, కొత్తకొత్తలో ఎదురయ్యే అనుభవాలను విధి విధానాలను వివరంగా తెలిపారు. ఎంఈవో నాగభూషణం,జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్‌రెడ్డి,సత్యరాజ్, నరసింహమూర్తి,ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పూర్ణచందర్, సుదర్శన్, ప్రసన్న కుమార్, హేమలత,నూతన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ఎంపి నిధులతో పలు అభివృద్ధి

**-బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబొయిన గోపి**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఎంపి నిధులతో ప్రజల సంక్షేమ పనులను ప్రారంభించుకోవడం జరిగిందని జిల్లా బిజేపి ప్రధాన కార్యదర్శి రెడ్డ బోయినగోపి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో దాదాపు 20 కోట్ల నిధులతో పనులు ప్రారంభించడం జరిగిందని అన్నారు.మాజి ఎంపి వినోద్ కుమార్ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అభివృద్ధి చేయడం లేదని సరికాదని అన్నారు. అక్వాహబ్ పెట్టి భూములు కోల్పయిన మానేరు బాధితులకు వారి భూములు తీసుకున్నవు అని అన్నారు. గంభీరావుపేట మండలం, తంగళపల్లి మండలం,ముస్తాబాద్ మండలంలో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని అన్నారు.ఎలకతుర్తి నుండి రహదారుల పనులు కేంద్ర హోం శాఖ మంత్రి అమలు చేయడం జరిగిందని అన్నారు.మానేరు బాధితులకు న్యాయం చేయాలని అన్నారు.నాలుగు లైన్‌లో రోడ్డు సిద్దిపేటటు సిరిసిల్ల వరకు ప్రపోసల్ పెట్టింది బిఆర్ఎస్ పార్టీ వాళ్లకు నష్టం కలుగకుండా ప్లాన్ చేసుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాగుల రాజిరెడ్డి, శ్రీనివాస్, శ్రీకాంత్, రామలింగారెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చులకు ఎల్ఓసి అందజేత

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలం చిన్నలింగాపూర్ గ్రామానికి చెందిన శ్యాగా రాంచందర్ అనారోగ్యం సమస్యలతో అత్యవసర చికిత్స నిమిత్తం హైదరాబాద్ నిమ్స్‌లో చేరాడు. వైద్య ఖర్చులకై ప్రభుత్వ పరంగా సహాయం అందించాలని చిన్నలింగాపూర్ మాజీ ఎంపిటిసి బైరినేని రాము ద్వారా వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను కోరగా, ప్రభుత్వం ద్వారా 1.50 లక్షల రూపాయల ఎల్ఓసిని ఎమ్మెల్యే మంజూరు చేశారు. ఈ మేరకు శనివారం రాంచందర్ కుటుంబ సభ్యులకు ఎల్ఓసిని అందజేశారు. వైద్య ఖర్చులకు ప్రభుత్వం ద్వారా సహాయం అందించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు సహకరించిన మాజీ ఎంపిటిసి బైరినేని రాముకు ఈ సందర్భంగా శ్యాగా రాంచందర్, అతని కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రామన్నపల్లె గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**- దళారులకు ధాన్యాన్ని అమ్మి రైతులు మోసపోవద్దు**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలం రామన్నపల్లె గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఫ్యాక్స్ డైరెక్టర్ సత్తు వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మందాటి తిరుపతి యాదవ్‌లు ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని విక్రయించాలని అన్నారు. దళారులకు ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. ప్రభుత్వం కల్పించిన గిట్టుబాటు ధరను రైతులు పొందాలని పేర్కొన్నారు. ఫ్యాక్స్ డైరెక్టర్ సత్తు వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందాటి తిరుపతి యాదవ్, మాజీ ఉప సర్పంచ్ బాపు రెడ్డి, పిల్లి ఎల్లయ్య, పన్యాల రాజిరెడ్డి, సెంటర్ ఇన్‌ఛార్జి మందాటి అనిల్, మెడదుల గంగయ్య, చిలువేరు చంద్రయ్య, జక్కుల తిరుపతి, గుడిసె శ్రీనివాస్, ఆత్మకూరు మహేష్, సంపత్, అనిల్, రైతులు, గ్రామస్తులు, తదితరులున్నారు.

# ఇంటింటి సర్వేను పక్కాగా చేపట్టాలి

**- కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన టార్పలిన్లు గన్నీలు అందుబాటులో ఉండాలి**
**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



**మంథని - ప్రభాతవార్త:** మంథని పట్టణంలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే చేపట్టుతున్న బృందాలు పక్కాగా సర్వే చేయాలని ఒకే ఇంటిలో రెండు కుటుంబాలు ఉంటే వేరువేరుగా సర్వే చేయాలని అదేవిదంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైయ్యే టార్పలిన్లు, గన్నీ బా ్యగులు అందుబాటులో ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శనివారం మంథని పట్టణంలోని ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న సర్వే బృందాల వద్దకు వెళ్లి వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వే పక్కాగా ఉండాలని అదేవిధంగా ఇబ్బందులు రాకుండా మ్యాపింగ్ ఉండాలన్నారు. అనంతరం పట్టణంలోని



సామాజిక ఆసుపత్రిని, మాతాశిశు కే ంద్రాన్ని, మార్కెట్ యార్డులో ధాన్యం కొన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. వాతావర్ణంను దృష్టిలో ఉంచుకుని అవసరమైన గన్నీ బ్యాగులు, టార్పలిన్లు నిర్వాహకులు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందుల స్టాక్‌ను వివరాలను పరిశీలించారు.
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా అవసరమైన మేర మందులను ఎప్పటికప్పుడు పంపించాలన్నారు. ఆసుపత్రిలోని రిజిస్టర్లలను కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా ఆసుపత్రిలోని జనరల్ వార్డు, ఎక్స్ రే రూంలను పరిశీలించి రోగులకు మరింత మెరుగైన సేవలు అందించాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్డ్ వో సురేష్, తాహసీల్దార్ రాజయ్య, ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ రాజశేఖర్, మున్సిపల్ చైర్‌పర్స న్ పెంద్రు రమసురేష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కలిసిన పంచాయతీ రాజ్‌శాఖ అధికారులు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి నివాసంలో పంచాయతీ రాజ్ శాఖలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎఈ బీర్‌పూర్ విశ్వేందర్ రావు సారంగాపూర్ ఏఈ కళ్యాణ్,డిఈ మిలియన్‌తో మర్యాదపూర్వకంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# ధాన్యం కేంద్రాల్లో రైతులను ఇబ్బందులు పెట్టవద్దు






**ధాన్యం ఎలాంటి కోతలు విధించవద్దు**
**ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి**
**ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన ఇంటర్మీడియట్ గోడౌన్‌లను గుర్తించాలి**
**రైస్ మిల్లుల వద్ద తాళ్ల పేరుతో ఎటువంటి కోతులు విధించడానికి వీలు లేదు**
**ధాన్యం కొనుగోలుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన**
**రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్‌రెడ్డి**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్రపౌరసరఫరాల శాఖమంత్రి ఉత్తం కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్‌రెడ్డి హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి దాన్యం కొనుగోలుపై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ధాన్యం కొనుగోలుపై తీసుకోవాల్సి న చర్యల గురించి పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డిఎస్ చౌహాన్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్లరూపాయల ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. సన్నరకం ధాన్యం సాగు ప్రోత్స హించేందుకు ప్రభుత్వం క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు. జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం సన్నరకం కొనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని అన్నారు. జిల్లాలో రైస్ మిల్లర్ల వద్ద తాళ్లు పేరుతో ఎటువంటి ధాన్యం కోతలు జరగవద్దని కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని, రైతుకు ఎటువంటి నష్టం రావడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్‌మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారెంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలని జీవో 27 పై చర్చించాలని రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారెంటీ సమర్పిస్తామని అండర్ టేకింగ్ తీసుకొని దాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు. దాన్యం భద్రపరిచేందుకు గోడౌన్ సన్నద్ధం చేయాలని ప్రతిజిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్‌తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లాకలెక్టర్ బి.సత్య ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు 27పై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించామని ముందుగా రైస్‌మిల్లర్లు అండర్ టేకింగ్ సమర్పించి తర్వాత బ్యాంకు గ్యారెంటీలు సమర్పించాలని సమాచారం అందించామని జిల్లాలో అవసరమైన మేర ఇంటర్మీడియట్ గోడౌన్లలో స్పేస్ అందుబాటులో ఉందని, రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే కొనుగోలు ప్రక్రియ ప్రారంభిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లాసహకార అధికారి మనోజ్‌కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రథమ మహాసభ కరపత్రం ఆవిష్కరణ



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రథమ మహాసభ కరపత్రాన్ని శుక్రవారం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. హైదరాబాద్‌లో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్పీకర్‌కు అసోసియేషన్ నాయకులు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నవంబర్ 10న జరుగనున్న తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రథమ మహాసభకు సంబంధించిన కరపత్రాన్ని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. మహాసభలకు ముఖ్య అతిథిగా రావాలని స్పీకర్‌ను ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర కమిటీ కోరింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అసెంబ్లీ ఇన్‌ఛార్జి పామెన భీమ్ భారత్, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కట్కూరి మల్లేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మాల సాయిరాజ్, గుండ్ల కుమారస్వామి, సీనియర్ జర్నలిస్ట్ దేగరీ వెంకటేష్, ఎలా సంతోష్ తదితరులున్నారు.

# మిల్లుకు పచ్చి ధాన్యం తరలుతుంది

**యథేచ్ఛగా రైతు శ్రమను దోచుకుంటున్నారు**
**మిల్లులో పచ్చివి 1900, కేంద్రాల్లో సూకా 2320**

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండలంలో ప్రభుత్వ వరి ధాన్య కొనుగోలు కేంద్రాల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపించటానికి నిత్యం పదుల సంఖ్యలతో మిల్లుకు తరలుతున్న ధాన్యపు ట్రాక్టర్లే ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ప్రభుత్వ మద్దతు ధర రూ: 2320 అని ప్రారంభ ప్రచారం వరకు మత్రమే పరిమితం అయిన కేంద్రాల ఆర్భాటాలు రైతులు పండించిన ధాన్యాన్ని మాత్రం కొనుగోలు చేయలేక చతికిల పడుతున్న వైనాన్ని చూసి కేంద్రాల నిర్వాహకులను చూసి వెక్కిరిస్తున్నాయి. మిల్లుకు ధాన్యాన్ని తరలించాలంటే ట్రాక్టర్ కిరాయి, తరుగు, హమాలీ ఖర్చు పోగా క్వింటాలు ధర రూ: 1900గా రైతు చేతికి 15 రోజుల్లో సొమ్ము అందుతుందని తెలుస్తోంది. అంటే ఒక క్వింటాలు ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తే ధర రూ: 2320తో పోలిస్తే రైతుకు ప్రైవేట్ మిల్లుతో లాభం ఎంత, నష్టం ఎంత ? ఈ దిశగా ప్రభుత్వం ఆలోచించకుండా కేంద్రాల ఏర్పాటు ఆలస్యం, కొనుగోలు ఆలస్యం, నిర్వహణ జాప్యం వంటి కారణాలే రైతును నిలువునా ముంచేస్తున్నాయని బాధిత రైతులు ప్రభాతవార్తతో ఆరోపిస్తున్నారు. ఈ సీజన్‌లో చిగురుమామిడి మండలంలో రైతులు పండించిన ఎక్కువ ధాన్యం కొన్నది ప్రైవేట్ వ్యాపారస్థులే అన్న



విషయం కళ్ళకు కట్టినట్లుగా ప్రధాన రహదారికి సమీపంలో ఉన్న మిల్లు ముందు నిత్యం పదులు సంఖ్యలో ట్రాక్టర్లు క్యూలైన్‌లో నిల్చున్న చిత్రాలే ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ప్రైవేట్ మిల్లులతో రైతులకు జరుగుతున్న నష్టాన్ని ప్రత్యక్షంగా చూస్తున్న అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న వైఖరి పలు అనుమానాలకు దారి తీస్తుందని, ఇదే పరంపర గనుక భవిష్యత్‌లో కొనసాగితే రైతు శ్రమ నిలువు దోపిడికి గురవుతుంది అనటానికి సజీవ సాక్షాలే ఈ ప్రైవేట్ మిల్లులు అనడంలో సందేహం లేదని మండల రైతులు అంటున్నారు. తమకు గత్యంతరం లేకున్న కారణంచేత మాత్రమే ప్రైవేట్ మిల్లులకు ధాన్యాన్ని తరలిస్తున్నామని రైతులు అంటున్నారు.

## అత్యుత్తమ సేవా పురస్కారం అందుకున్న

# డాక్టర్ బంగారి రజనీ ప్రియదర్శిని

**గోదావరిఖని, ప్రభాతవార్త:** స్త్రీ వైద్య విభాగంలో తెలంగాణ రాష్ట్ర ఐఎంఎ శాఖకు అత్యుత్తమ సేవలు అందించినందుకు హైదరాబాద్‌లో తెలంగాణ ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కాళీ ప్రసాద్ చేతుల మీదుగా డాక్టర్ బంగారి రజనీ ప్రియదర్శిని అత్యుత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. తెలంగాణ ఐఎంఎ చేపట్టిన వివిధ సేవా కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలు, చేపట్టిన అన్ని కార్యక్రమాలలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని తన సూచనలు, సలహాల ద్వారా ప్రతి కార్యక్రమం విజయవంతం కావడానికి తనవంతు సహకారం ఎంతో ఉందని, ఎంత పని ఒత్తిడి ఉన్నప్పటికీ ప్రతి కార్యక్రమాన్ని చురుకుగా ముందుకు తీసుకు వెళ్లేందుకు ఆమె చేసిన సేవలు ప్రశంసనీయమైనవని అన్నారు. తనకు ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని, దీని ద్వారా తనపై ఇంకా బాధ్యత పెరిగిందని ఈ సందర్భండా డాక్టర్ రజనీ ప్రియదర్శి అన్నారు. ఈ అవార్డు సాధించిన సందర్భంగా తెలంగాణ ఐఎంఎ కాబోయే నూతన అధ్యక్షుడు డాక్టర్ పి.కిషన్, ఐఎంఎ కరీంనగర్ శాఖ అధ్యక్షుడు డాక్టర్ ఎనమల్ల నరేష్ కుమార్, కార్యదర్శి నవీన్ కుమార్, కోశాధికారి విజయ్ కుమార్, తెలంగాణ మెడికల్ కౌన్సెల్ మెంబర్ డాక్టర్ రాజ్‌కుమార్, రెనే గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ బంగారి స్వామి శుబాకాంక్షలు తెలిపారు.



# దత్తత ఉత్తర్వులు జారీ



**కరీంనగర్, ప్రభాతవార్త:** కరంగర్ బాలసదనంకు చెందిన 10 సంవత్సరాల బాలికను కరీంనగర్ జిల్లాకు చెందిన దంపతులకు గత ఆగస్టులో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇచ్చారు. అందుకు సంబంధించిన దత్తత ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి క్యాంప్ ఆఫీస్‌లో శనివారం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాలిక చదువు, తల్లితండ్రులతో ఉన్న అనుబంధం గురించి అడిగి తెలుసుకున్నారు. పిల్లలు లేని దంపతులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం దత్తత తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డీసీపీవో దర్వన్ పర్వీన్, పివో ఎన్‌ఐసీ తిరుపతి, సోషల్ వర్కర్ రాజేష్ పాల్గొన్నారు.

## కూడళ్ళ నిర్వహణను పరిశీలించిన సుడా చైర్మన్



కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: కూడళ్ళలో లైటింగ్, ఫౌంటైన్ ఎందుకు పని చేయడం లేదని కాంట్రాక్టర్, అధికారులతో కలిసి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఇందిరా చౌక్ వద్ద పరిశీలించారు. రెండు సంవత్సరాలు నిర్వహణ బాధ్యత కాంట్రాక్టర్‌దే అయినప్పటికీ ఎందుకు వాటికి మరమ్మత్తులు చేయడం లేదని అన్నారు. ఇంకా బిల్లు రావలసింది ఉంది అని కాంట్రాక్టర్ పేర్కొనగా అవసరమైన మేరకు అధికారులు పరిశీలిస్తారు కానీ ముందగా మరమ్మతులు చేపించాలని పేర్కొన్నారు. ఈఈ యాదగిరి, శ్రవణ్ నాయక్, డివిజన్ అధ్యక్షుడు పెద్దిగారి తిరుపతి, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కీర్తి కుమార్, మాసూం ఖాన్, అస్తపురం రమేష్, మారుతి రావు, తదితరులు పాల్గొన్నారు.

# రేకొండ పల్లగుట్ట మట్టిని రాత్రిళ్ళు తోడేస్తున్నారు



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలం రేకొండ గ్రామంలోని పల్లగుట్ట నుండి యథేచ్ఛగా రాత్రి పూట మట్టిని టిప్పర్ల ద్వారా అక్రమంగా తరలించి వ్యాపారం చేసుకుంటున్నట్లు సమీప రైతులు ఆరోపిస్తున్నారు. స్పష్టంగా గుట్టను రాత్రి సమయాల్లో తవ్విన ఆనవాళ్ళు పొద్దంతా కనిపిస్తున్నాయని, అడ్డు అదుపు లేకుండా చీకటి దందా కొనసాగిస్తున్న వారిని వెంటనే పట్టుకొని శిక్షించాలని, తరిగి పోతున్న గుట్టల్ని, ప్రజా ఆస్తిని కాపాడాలని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. కేవలం రాత్రి సమయాల్లో మాత్రమే మట్టి భకాసురులు తమ కార్యకలాపాలను గుట్టు చప్పుడు కాకుండా కొనసాగిస్తున్నారని, అధికారుల కళ్ళుగప్పి కొనసాగిస్తున్న ఈ దందాపై రెవెన్యు అధికారులు దృష్టి సారించి అంతరించిపోతున్న ప్రకృతి సంపదను, గుట్టలను, కొండలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. ఇది ఇలానే కొనసాగితే పల్లగుట్టను ఆనుకుని ఉన్న ఇతర గట్టులను కూడా ఖాళీ చేయించే విధంగా కొండను మింగటానికి ప్రయత్నిస్తున్న మట్టి భకాసురుల ఆగడాలను వెంటనే అదుపులోకి తీసుకురావాలని ప్రజలు అంటున్నారు.

# హుజురాబాద్ లో ముగిసిన కబడ్డీ, హాకీ పోటీలు



**జమ్మికుంట (హుజూరాబాద్ రూరల్), ప్రభాత వార్త:** ఉమ్మడి జిల్లా స్థాయి అండర్ –14 బాలబాలికల కబడ్డీ టోర్నమెంట్ శనివారం హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో జరిగాయి. ఈ టోర్నమెంట్ లో కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు చెందిన కబడ్డీ టీములు పాల్గొనగా ఆయా టీములు నుండి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు ఎస్‌జిఎఫ్ కార్యదర్శి సొల్లు సారయ్య తెలిపారు. ఈ టోర్నమెంట్ లో బాలికల విభాగంలో కరీంనగర్ జట్టు ప్రథమ స్థానంలో నిలువగా సిరిసిల్ల జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. బాలుర విభాగంలో సిరిసిల్ల ప్రథమ స్థానంలో నిలువగా కరీంనగర్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచిందని ఆయన తెలిపారు. కాగా ఉమ్మడి జిల్లా స్థాయి హాకీ క్రీడాకారుల ఎంపిక కోసం 200 మంది క్రీడాకారులు హాజరైనట్లు నిర్వాహకులు యేముల రవి కుమార్ తెలిపారు. కాగా ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్, హాకీ క్లబ్ రాష్ట్ర నాయకులు బండ శ్రీనివాస్, హుజురాబాద్ హాకీ క్లబ్ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, హాకీ క్లబ్ రాష్ట్ర నాయకులు తోట రాజేంద్ర ప్రసాద్, కబడ్డీ క్రీడాకారుడు, కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, హెచ్ఎం తిరుమల, కాకతీయ కళాశాల ప్రిన్సిపాల్ వేణుమాధవ్, రాజేశ్వర్ రెడ్డి, గోవర్ధన్, శ్రీనివాస్ రెడ్డి, రావుల వేణు, ఎస్‌జిఎఫ్ కార్యదర్శి వేణుగోపాల్, హాకీ క్లబ్ ఉపాధ్యక్షులు భూసారపు శంకర్, కార్యదర్శి గనిశెట్టి ఉమా మహేశ్వర్, గుడ్డెల్లుల సమ్మయ్య, పిడి చిరుత శ్రీనివాస్, పిఈటి సొల్లు అనిల్, కోచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త



### రాష్ట్రస్థాయి యస్‌జిఎఫ్

## టేబుల్ టెన్నిస్‌కు ఎంపికైన పారమిత విద్యార్థి

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** ఈ నెల 3 నుంచి 5వ తేది వరకు తెలంగాణ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో కొత్తగూడెంలో జరగనున్న 68వ తెలంగాణ రాష్ట్రస్థాయి అండర్ 17(బాలుర) టీటీ ఛాంపియన్ షిప్ పోటీలకు స్థానిక పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 10 వ తరగతి విద్యార్థి యస్.జైదీప్ ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినయుయం ప్రసాద్, ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ రమణ, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ, సమన్వయ కర్తలు నాగరాజు, రాము, వ్యాయామ ఉపాధ్యాయులు యం. సాగర్, జి. మహేష్‌లు పాల్గొన్నారు.

## గంగుల లక్ష్మి నర్సమ్మకు ఘన నివాళులు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర తన సోదరులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పలువురు ప్రముఖులతో కలిసి స్వర్గీయ గంగుల లక్ష్మీనర్సమ్మకు ఘనంగా నివాళులర్పించారు. కరంనగర్ కేఎస్‌ఎల్ కన్వెన్షన్ హాలులో ఏర్పాటు చేసిన దశదిన కర్మకాండకు ఎంపీ రవిచంద్ర బంధువులు, కుటుంబ సభ్యులు శనివారం రోజున హాజరై లక్ష్మీనర్సమ్మచిత్ర పటానికి శ్రద్ధాంజలి ఘటించారు.

### తిట్ల పురాణాలకు బ్రాండ్ అంబాసిడర్లు

# బీఆర్ఎస్ లీడర్లు

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ నేత, మాజీ ఎంపి వినోద్ రావు కేంద్రమంత్రి బండి సంజయ్‌పై చేసిన అనవసర వ్యాఖ్యలను తీవ్రంగా కండిస్తున్నామని, బండి సంజయ్ అనవసరంగా ఎవరిపై నోరు జారే వ్యక్తి కాదన్నారు. ఏలాంటి ఇబ్బందులు కలగకుండా కేంద్ర మంత్రి అభివృద్ధి పనులు చేయిస్తున్నారన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ పై అనవసరమైన మాటలు మాట్లాడితే రాబోయే రోజుల్లో ప్రజలే ఆయనకు తగిన బుద్ధి చేస్తారని హెచ్చరించారు.

## గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది

**కాంగ్రెస్ పార్టీ అబద్ధాలతో అధికారం చేపట్టింది**

**ఆరు గ్యారెంటీ అమల్లో కాంగ్రెస్‌పార్టీ విఫలం**

**నిజాంబాద్ ఎంపి ధర్మపురి అరవింద్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని నేడు కాంగ్రెస్ పార్టీ అబద్ధాలతో అధికారం చేపట్టి ఒక్క పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం విడ్డూరంగా ఉందని నిజాంబాద్ పార్లమెంట్ సభ్యుడు అరవింద్ పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీల జగిత్యాల జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమం శనివారం నిజాంబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు మైదిపల్లి సత్యనారాయణరావుతో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జీ డా.భోగ శ్రావణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిజాంబాద్ ఎంపి అరవింద్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకుంటే గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయడంతో పాటు అవినీతికి పాల్పడి లక్షల కోట్లు బిఆర్ఎస్ నాయకులు దోసుకున్నారని అంతే కాకుండా అనేక అవకతవకలకు పాల్పడ్డ బిఆర్ఎస్ నాయకులు మాజీ సిఎం కెసిఆర్ కేటీఆర్లను రాష్ట్రంలో ప్రజలు నమ్మే పరిస్థితి లేదని పేర్కొన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక అబద్దాలతో ప్రభుత్వం చేపట్టినప్పటికీ 6 గ్యారెంటీ అమలులో విఫలమైందని రైతులను మోసం చేయడంతో పాటు హామీలు అమలు చేయకపోవడంతో ప్రజలు రోడ్డు ఎక్కే పరిస్థితి తీసుకొస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్‌ను నమ్ముకొని అధికారం చేపడితే రాష్ట్రాన్ని అదోగతి చేశారని నేడు కాంగ్రెస్ అధికారం ఇప్పుడు చెప్పుతే మీరు మాయమాటలతో కాలం గడపడం తప్ప ప్రజలకు అన్నివిధాలా ఇబ్బందులకు గురిచేయడం ఎంత వరకు సమంజసం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిల సత్యనారాయణ, యాదగిరి బాబు, జగిత్యాల జిల్లా సభ్యత్వ కన్వీనర్ డాక్టర్ రఘు, ధర్మపురి సీనియర్ నాయకులు కన్నం అంజయ్య, జగిత్యాల జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, సభ్యత్వ నమోదు ఇంచార్జీలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీ వెంకటేశ్వర ఆలయం నూతన అర్చక స్వామిగా సౌమిత్రి రఘునాథచార్యులు



*రాజాపేట, నవంబర్ 2 ప్రభాతవార్త:*

రాజాపేట మండలం రఘునాథపురం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పాదాల చెంత నుండి అతి చేరువలోనున్న అతి మహిమాన్వితమైన కోరిన కోరికలు తీర్చే శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో కార్తీక మాసం శనివారం పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులుగా నూతనంగా నియమితులైన శ్రీ వైష్ణవ పండితులు శ్రీశ్రీశ్రీ త్రిందండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి శిష్యులు శ్రీమాన్ సౌమిత్రి రఘునాథచార్యులును ఆలయ వైస్ చైర్మన్ రాచకొండ స్వామి, ఆలయ కమిటీ సభ్యులు పుష్పగుచ్ఛం అందజేసి, స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం నూతన అర్చక స్వామిగా నియమితులై పదవి బాధ్యతలు స్వీకరించి సౌమిత్రి రఘునాథచార్యులు స్వామి వారికి, అమ్మవార్లకు అష్టోత్తర శతమార్చనలు, సహస్రనామార్చనములు, ప్రత్యేక పూజలు వేదమంత్రాలలో శాస్త్రోకంగా ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కార్తీక మాసం సందర్భంగా సాయంత్రం 6 గంటలకు ఆకాశ దీపోత్సవ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లను వెంటనే చేపట్టాలి: సీపీఎం



*వలిగొండ ప్రభాతవార్త:*

శనివారం మండలంలోని చిత్తాపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రమును సీపీఎం బృందం పరిశీలన చేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ.. చిత్తాపురం గ్రామంలో మార్కెట్‌లో నిలువ ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, రైతులు మార్కెట్‌లోకి ధాన్యాన్ని తీసుకువచ్చి నెలలు గడుస్తున్న ప్రభుత్వం నేటికీ కొనుగోలు చేయకపోవడంతో అకాల వర్షం వల్ల ధాన్యం మొత్త తడిసి రైతులు తీవ్రంఒగా ఇబ్బంది పడుతున్నారని, వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వం రైతులకు దొడ్డు వడ్లు, సన్నం వడ్లకు ఇస్తానన్న రూ.500 బోనస్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం చిత్తాపురం శాఖ కార్యదర్శి ఏటేల్లి నరసింహ, గోపరాజుపల్లి శాఖ కార్యదర్శి ఏనుగుల నరసింహ, నాయకులు భూపతి రాములు, కందుల మచ్చగిరి, సర్వే వంశీ, ఏటేల్లి యాదయ్య, పద్మా రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన తహసీల్దార్

*తిరుమలగిరి 02 ప్రభాతవార్త*

మండలంలోని రాజన్న కోకిల నాయక్ తండా ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ హరిప్రసాద్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులతో వర్ష సూచన ఉన్నందున రైతులు తమ ధాన్యాన్ని తడవకుండా టార్పాలిన్లతో కప్పుకోవాలని చెప్పారు.క్వింటాల్‌కు రూ.500 చెల్లిస్తుందని చెప్పారు.

## అధికారుల పర్యవేక్షణలో వేగంగా కొనసాగుతున్న ఇంటింటి సర్వే

*రాజాపేట,నవంబర్ 2 ప్రభాతవార్త :*



రాజాపేట మండలంలో ఈ నెల 6వ తేదీలోగా పూర్తి కావాల్సిన సమగ్ర ఇంటి కుటుంబ సర్వే, ఇండ్ల జాబితా వివరాలసేకరణ అధికారులపర్యవేక్షణలో వేగంగా కొనసాగుతుంది. తెలంగాణ ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వేలో భాగంగా 3వ తేదీలోగా ఇండ్ల జాబితా పూర్తి కావాలని ఆదేశాలు ఉండగా రాజాపేటలో మండల ప్రత్యేక అధికారిని సునంద ఆధ్వర్యంలో కొనసాగుతుంది. అందుకోసం ఎంపిడివో నాగవేణి, ఎంపివోలు సర్వే చేస్తున్న వారికి అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తూ అందుబాటులో ఉంటున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తునికలా కొలతల ఇన్‌స్పెక్టర్



*ప్రభాతవార్త బొమ్మలరామారం:*

ధాన్యం కొనుగోలు కేంద్రాలను యాదాద్రి భువనగిరి జిల్లా తూనికల కొలతల ఇన్‌స్పెక్టర్ కందగట్ల వెంకటేశ్వర్లు ఆకస్మికంగా శనివారం మండలంలోని నాగినేనిపల్లి హాజీపూర్ మల్యాల గ్రామాలలో ఉన్న వడ్ల కొనుగోలు కేంద్రాలను తనిఖీ చచేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. వడ్ల కొనుగోలు సకాలంలోచేయాలని, వేయింగ్ మిషన్లు తూనికల కొలతల ఆఫీసర్ సర్టిపై చేసిన వాటిపైనే తూకం చేయాలని, తూకం విషంలో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైస్ మిల్లర్ యజమానులు తరుగు విషయంలో ఇబ్బందులు పెడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం మండలంలోని రైస్ మిల్లులను తనిఖీ చేశారు. చీకటి మామిడిలో ఉన్న తిరుమల వే బ్రిడ్జిను పరిశీలించారు. పిఎస్‌సిఎస్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులు పరిశీలించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల అధికారులు పాల్గొన్నారు.

## రాజాపేట ఎస్ఐ అవమానించారంటూ మాజీ సర్పంచ్ ఫిర్యాదు

*రాజాపేట,నవంబర్ 2 ప్రభాతవార్త :*

ఇసుక అక్రమ రవాణా విషయంలో పోలీస్ స్టేషన్‌కు వెళ్తే రాజాపేట ఎస్ఐ తనను అవమానించారని రాజాపేట మండలం బేగంపేట గ్రామ తాజా మాజీ సర్పంచ్ పంబ కర్ణాకర్ విలేకరులకు తెలిపారు. ఇసుక రవాణా విషయంలో కేసు నమోదు చేసి సంబంధించిన వారిని వదిలిపెట్టాలని తాను కోరగా అవమానపరిచే విధంగా ఎస్ఐ మాట్లాడారని ఈ విషయమం డిసిపికి ఫోన్ ద్వారా తెలియజేసినట్లు చెప్పారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

### -సీపీఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ



*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో ఐకేపీ, పిఎసిఎస్‌లో వరి ధాన్యాన్ని కొనుగోలు వెంటనే ప్రారంభించాలని పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. రైతులు నెల రోజుల నుంచి వరి ధాన్యాన్ని ఐకెపి సెంటర్‌లలో రాసులు పోసి ఎదురుచూస్తున్నారని అధికారులు రాకపోవడంతో రైతులపై ప్రభుత్వ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుందన్నారు. దీపావళి పండుగ సందర్భంగా మూడు రోజుల నుంచి వర్షానికి వరి ధాన్యం తడిసి మొలకలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హుస్నాబాద్, బొమ్మాయిపల్లి, రైల్వే స్టేషన్ పరిధిలో తడిసిన మొలికెత్తిన ధాన్యాన్ని వెంటనే పరిశీలించి తూకాలు వేయించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యానికి 500 బోనస్ గిట్టుబాటు ధర ఇస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు సన్నధాన్యానికి మాత్రమే 500 బోనస్ ఇస్తానని రైతులను మోసం చేసినట్లేనని అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్ల ముత్యాలు, పట్టణ కార్యవర్గ సభ్యులు బందెల ఎల్లయ్య, కల్లూరు నాగమణి, పట్టణ నాయకులు దండుగిరి, బొమ్మాయిపల్లి శాఖ కార్యదర్శి బండి రవి, బండి వెంకటేశం, వల్లపు సత్తయ్య, లక్ష్మమ్మ, బండి నరసింహ, గుజ్జు సుక్కయ్య, బుడిగే పద్మ, గుజ్జు కనకమహాలక్ష్మి, బుడిగే మల్లేష్, రైతులు పాల్గొన్నారు.

## డీవైఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

*వలిగొండ ప్రభాతవార్త:*



ఈనెల 10, 11 తేదీలలో స్థానిక శివశక్తి ఫంక్షన్ హాల్‌లో జరిగే యువజన సంఘం డివైఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు కవిడే సురేష్ యువకులకు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని గోకారం గ్రామంఓల సంఘం సమావేశం నిర్వహించి అనంతరం మహాసభల ప్రచార కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు దేశపాక బాబు, అనగంటి గణేష్, దేశపాక రవి, రావుల మహేష్, కవిడే సుధాకర్, సిరిపంగి ఎల్లయ్య, తుర్కపల్లి సాయి, బుడిగే వెంకటేష్, మల్లేష్, ఉపేందర్, రావుల శ్రీకాంత్, నారి చందు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు చేయని చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం

### -మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని ఐకెపి సెంటర్లు పిఏసిఎస్ సెంటర్‌లో నుంచి ఇప్పటివరకు ఎలాంటి ధాన్యం కొనుగోలు చేయలేదని ఈ చేతకాని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో రైతులు ఇబ్బంది పడుతున్నారని మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాడుగుల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రైతులు అరిగోస పడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు తీరని కష్టలు ఎదుర్కొంటున్నారని, ధాన్యం కొనుగోలు చేయని, చేతగాని ప్రభుత్వం ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని, ఐకేపీ సెంటర్ పిఏసిఎస్ సెంటర్‌లో నిలువ ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, పిఏసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు సామ రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు సీత వెంకటేష్, వివిధ గ్రామ మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# ఇచ్చిన హామీలన్నింటి వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలి

**- సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్**

**- ప్రారంభమైన సిపిఎం గోదావరిఖని పట్టణ రెండవ మహాసభలు**

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అమలు పరచాలని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ డిమాండ్ చేశారు. సిపిఎం గోదావరిఖని పట్టణ రెండవ మహాసభలు శనివారం ప్రారంభం అయ్యాయి. గోదావరిఖని గంగానగర్‌లోని మల్లు స్వరాజ్యం కాలనీలో ఈ మహాసభ జరిగింది. ముందుగా సిపిఎం సీనియర్ నేత నరివిట్ల నర్సయ్య జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, సిపిఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మహిళలకు ఫ్రీ బస్సు పథకం తప్ప ఇచ్చిన 6 గ్యారెంటీలలో ఏవి కూడా ఇప్పటి వరకు సరిగ్గా అమలు





కాలేదని అన్నారు. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో గత కొన్ని నెలలుగా ఇల్లు లేని నిరుపేదలందరూ ప్రభుత్వ స్థలాల్లో ఇల్లు వేసుకొని ఉంటున్న వారికి తక్షణమే పట్టాలివ్వాలని, పారిశ్రామిక ప్రాంత అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం ఎన్‌టిపి ఏర్పాటులో భాగంగా గంగానగర్‌లో తొలగించిన ఇండ్ల వారికి ఎమ్మెల్యే చొరవ తీసుకొని వెంటనే వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముత్యం రావు, ఎ.మహేశ్వరీ, ఎం.రామాచారి, వేల్పుల కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు మండే శ్రీనివాస్, మేదరి సారయ్య, వడ్లకొండ నాగమణి, నెరవేట్ల నరసన్న, ఉపేందర్, జెన్న కొమురయ్య, మారుపాక బాగ్యలక్ష్మి, ఫైముదా, కొంటు సాగర్, ఆరెపల్లి రాజమౌళి, రాజేశ్వర చారి, తోట నరహరి రావు, నంది నారాయణ, సీనియర్ నాయకులు షేరు మహమ్మద్, శాఖ కార్యదర్శులు, 120 మంది డెలిగేట్స్ పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## ఎమ్మెల్యేలకు విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ జెఎసి వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.



విద్యుత్ సంస్థలో పని చేస్తున్న ఆర్టిజన్లను కన్వర్షన్ చేయాలని పెద్దపల్లిలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావులను తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జెఎసి వినతి పత్రం అందజేసి కోరింది. ఎమ్మెల్యేలకు ఈ సందర్భంగా ఆర్టిజన్ల సమస్యలను వివరించారు. అర్హులైన వారిని ఆయా విభాగాల్లో భర్తీ చేసి పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యేలు రాజ్‌ఠాకూర్, విజయ రమణా రావులు విద్యుత్ వాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు పెద్దపల్లి జిల్లా విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ జెఎసి నాయకులు కిషన్ రెడ్డి, ఖలీం, ఎల్లయ్య, రఘు, మట్ట రాజు, తిరుపతి తెలిపారు.

# పది రోజుల పాటు 75వ భారత రాజ్యాంగ అమలు దశ ఉత్సవాలు

**- ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు**

గోదావరిఖని, ప్రభాతవార్త.

భారత రాజ్యాంగ అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు నిండుతున్న సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 26 నుంచి డిసెంబర్ 6 బాబాసాహేబ్ అంబేద్కర్ వర్ధంతి వరకు పది రోజుల పాటు 75వ భారత రాజ్యాంగ అమలు దశ ఉత్సవాలను నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, జిల్లా కన్వీనర్, మాజీ జడ్పిటిసి లంక సదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని 14 మండలాలతోపాటు మూడు మున్సిపాలిటీలు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో కూడా దశ ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నామని వెల్లడించారు. కుల మతాలకు



అతీతంగా ప్రజాప్రతినిధులను, అధికారులను, వివిధ రాజకీయ పార్టీలలోని నాయకులను, కలిసి వచ్చే ఎస్సీ, ఎస్టీ, బిసి మైనారిటీ ఇతర అణగారిన వర్గాలను కలుపుకొని, అన్ని మండలాల్లో కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. భారత రాజ్యాంగ అమలు దశ ఉత్సవాలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## సింగరేణి ఫిట్టర్ ఉద్యోగం సాధించిన ఫొటోగ్రాఫర్ కుమారుడు

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖనిలో గత 30 సంవత్సరాలుగా ఫొటోగ్రాఫర్‌గా కొనసాగుతున్న మోత్కు శ్రీనివాస్ మాధవిల కుమారుడు శివ సింగరేణిలో ఫిట్టర్ ఉద్యోగం సాధించాడు. గత నెల 6న జరిగిన ఫిట్టర్ ఉద్యోగాల పరీక్షల్లో 90శాతం మార్కులతో రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంక్ సాధించి ఫిట్టర్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంక్ సాధించి సింగరేణి ఫిట్టర్ ఉద్యోగానికి ఎంపికైన శివ ఈ ప్రాంత యువతకు ఆదర్శంగా నిలవడం పట్ల కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

## చేనేత ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షురాలుగా శారధ

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



తెలంగాణ చేనేత ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షురాలుగా మండలంలోని కునారం గ్రామానికి చెందిన సిరిపురం శారధను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వరీ మోహన్శని వారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామానికి చెందిన స్వచ్ఛంద సేవకురాలు, సమాజ సేవలో ముందుండే పద్మశాలి నాయకురాలు సిరిపురం శారధను నియమించినట్లు మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా శారధ మాట్లాడుతూ పద్మశాలి జాతి చైతన్యం కోసం చేనేత కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకముతో జిల్లా ఉపాధ్యక్షురాలుగా నియమించినందుకు రాష్ట్ర కమిటీకి, జిల్లా నాయకులకు శారధ కృతజ్ఞతలు తెలిపారు. శారధ ఎంపిక పట్ల మండలంలోని ఆయా గ్రామాల పలువురు పద్మశాలి సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## మర్రిపల్లి గూడెంలో కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమం

**- సిఐ హరికృష్ణ**

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలం మర్రిపల్లి గూడెంలో శనివారం సాయంత్రం కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి సిఐ, 5 మంది సబ్ ఇన్స్పెక్టర్లు, సుమారు 50 మంది పోలీసులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పత్రాలు లేని 30 వాహనాలను తనిఖీ చేసి జరిమానా విధించారు. దీంతో పాటు కంకటి సూర్యం హోటల్ లో 20 బీర్లు స్వాధీనం చేసుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు సిఐ హరికృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు సైబర్ నేరాల పట్ల, గంజాయి నిర్మూలన, సిసి కెమెరాల ఉపయోగాల పట్ల అవగాహన కల్పించారు.

## సింగరేణి కార్మికున్ని పరామర్శించిన పుట్ట మధు

రామగిరి-ప్రభాతవార్త

రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన సింగరేణి కార్మికుడు వేగోళపు శ్రీనివాస్ ఇటీవలే సెంటినరీకాలనీలో రోడ్డు ప్రమాదానికి గురై కరీంనగర్ లోని రెనే హాస్పిటల్ చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మంథని మాజి ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శనివారం హాస్పిటల్ కి వెళ్ళి చికిత్స పొందుతున్న శ్రీనివాస్ ను వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.



## ఇంటింటి సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలి

ఎలిగేడు,ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఎంపీడీవో భాస్కరరావు అన్నారు. శనివారం మండలంలో 2587 ఇల్లు సర్వే నిర్వహించామన్నారు. సామాజిక ఆర్థిక ఉపాధి రాజకీయ కుల సర్వే పకడ్బందీగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఎనిమినేటర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## పంబాల కులస్థులను ప్రభుత్వం వెంటనే గుర్తించాలి

శంకరపట్నం, ప్రభాత వార్త:

పంబాల కులస్థులను వెంటనే గుర్తించి ఎస్‌సి కుల పరిధీలో చేర్చాలని పంబాల సంఘం జిల్లా నాయకులు రౌతు సంపత్, కొరిమి దినేష్ ప్రభుత్వాన్ని కోరారు. శంకరపట్నం మండల పరిధీలో శనివారం విలేకరులతో వారు మాట్లాడుతూ.... పంబాల కులస్థులను ప్రత్యేక కార్పొరేషన్ గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పంబాల కులస్థులకు సుతి, జంబి, డికె పంబజోడు, తాళాలు, గజ్జెలు, వీరగోళ ప్రభుత్వమే సరఫరా చేయాలని వారు కోరారు. ప్రభుత్వ సంస్కృత కార్యక్రమాలలో తమను భాగస్వాములుగా చేయాలని, ప్రతి పంబాల కళాకారునికి పింఛన్, నివేశన స్థలం, ఇండ్ల స్థలాలు మంజూరు చేసి 10 లక్షల రూపాయలు వెంటనే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

# జ్ఞాన సరస్వతి ఆలయ అభివృద్ధికి విరాళం



చొప్పదండి ప్రభాతవార్త:
చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయ అభివృద్ధికి పట్టణానికి చెందిన గుర్రం శారద సంజీవరెడ్డి దంపతుల కుమారుడు గుర్రం మనీందర్ రెడ్డి విరాళాన్ని అందజేసి భక్తిని చాటుకున్నారు. ఈ మేరకు ఆయన ఉద్యోగంలో స్థిరపడిన తర్వాత వచ్చిన వేతనం నుండి పదివేల ఒకవంద పదహారు రూపాయలను ఆలయ అభివృద్ధికి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరికొందరు దాతలు ఆలయ అభివృద్ధికి సహకరించాలనికోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు ఆలయ ప్రదాన అర్చకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, శ్రీబాష్యం నవీన్‌కుమార్, గుర్రం ఆనందరెడ్డి, గుర్రం సంజీవరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# బహిరంగ విచారణ వివరాలను ప్రభుత్వానికి అందజేస్తాం

### - బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్

హనుమకొండ బ్యూరో, ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సి న రిజర్వేషన్ల దామాషాను ఖరారు చేసే అంశంపై నిర్వహించిన బహిరంగ విచారణలో వచ్చిన విజ్ఞప్తులను పరిశీలించి ప్రభుత్వానికి వివరాలను అందజేస్తామని తెలంగాణ రాష్ట్ర 3బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో స్థానిక సంస్థల రిజర్వేషన్ల దామాషాపై నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ బహిరంగ విచారణ అనంతరం బీసీ కమిషన్ బృందం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ మాట్లాడుతూ బహిరంగ విచారణ ముందు భద్రకాళి అమ్మవారి దర్శనం చేసుకోవడం జరిగిందన్నారు. ఒక బృహత్తర కార్యక్రమం ప్రారంభానికి ముందు కమిషన్ బృందం సభ్యులతో కలిసి అమ్మవారి దర్శనం చేసుకున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్.నాగరాజు, ఎమ్మెల్సీలు సారయ్య, నర్సి రెడ్డి, ఇతర ప్రజాప్రతినిదులు తమ బృందాన్ని కలిశారని పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ విచారణకు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన వివిద కుల సంఘాల ప్రతినిదులు, ప్రజలు తమ అభిప్రాయాలను తెలియజేశారని, లిఖిత పూర్వకంగా వినతులు అందించారని పేర్కొన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఉమ్మడి జిల్లాకు చెందిన వివిధ వర్గాల నుండి బీసీ కమిషన్ విజ్ఞప్తులను స్వీకరించిందని అన్నారు. హనుమకొండ, వరంగల్ 142, జనగామ 27, మహబూబాబాద్ 26, భూపాలపల్లి 28, ములుగు జిల్లా నుండి 7 విజ్ఞప్తులు అందాయని అన్నారు. బీసీ సంఘాల ప్రతినిధులు జనాభా దామాషా ప్రకారం రాజకీయాల్లో కూడా తమకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని వివిధ కుల సంఘాల ప్రతినిదులు కోరారని తెలిపారు. దూదేకుల ఇతర మైనార్టీ వర్గాల వారు కూడా తమకు ఇతర కులస్తుల మాదిరిగా అవకాశం కల్పించాలని కోరారని తెలిపారు. ఈ సమావేశంలో కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాకు సంబందించి 200 టోకెన్లు అందజేశామన్నారు. బీసీ కమిషన్‌కు వివిధ కుల సంఘాలు, ప్రజలు తమ అభిప్రాయాలు, విజ్ఞప్తులను అందించేందుకు తగిన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వచ్చిన వివిధ కుల సంఘాలప్రతినిదులు, ప్రజలు తమ అభిప్రాయాలను నివేదించారని ప్రశాంతంగా విజ్ఞప్తులను అందించారని పేర్కొన్నారు. వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్యశారద మాట్లాడుతూ బీసీ కమిషన్ బృందానికి వరంగల్ జిల్లాకు సంబందించిన వివిధ కుల సంఘాల ప్రతినిదులు, ప్రజలు తమ అభిప్రాయాలను తెలియజేశారని, విజ్ఞప్తులను అందజేశారన్నారు.

# స్థానిక సంస్థల రిజర్వేషన్ల దామాషాపై విజ్ఞప్తులను స్వీకరించిన బీసీ కమీషన్

ప్రభాతవార్త- సుబేదారి:
తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారిగా కల్సి ంచాల్సి న రిజర్వేషన్ దామాషాను ఖరారు చేసేందుకు బృహత్తర కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర బీసీ కమీషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సి న రిజర్వేషన్ల దామాషాను ఖరారు చేసే అంశంపై బహిరంగ విచారణలో భాగంగా రాష్ట్ర బీసీ కమీషన్ బృందం ప్రజలు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, వివిధ కుల సంఘాల ప్రతినిధుల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో బీసీ కమీషన్ చైర్మన్ జి.నిరంజన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి, రంగు ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి అభిప్రాయాలు విజ్ఞప్తులను స్వీకరించారు. స్థానిక సంస్థల రిజర్వేషన్ల దామాషాపై ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజాభిప్రాయ బహిరంగ విచారణకు బీసీ కమీషన్ బృందం వచ్చిన నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో తగిన ఏర్పాట్లను పూర్తి చేశారు. అర్జీలను బీసీ కమీషన్ బృందానికి సమర్పించేందుకు ఉమ్మడి జిల్లా నుండి వచ్చిన కుల



సంఘాల నాయకులు, ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు సహాయ కేంద్రంతో పాటు రిజిస్ట్రేషన్ కేంద్రాన్ని కలెక్టరేట్ ఆవరణంలో అధికారులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎండి.రియాజ్, అదనపు కలెక్టర్లు వెంకట్‌రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్‌కు ఎంపికైన స్కై జూనియర్ కాలేజి విద్యార్థులు

ప్రభాతవార్త- సుబేదారి:
స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి జూనియర్ కాలేజీ విద్యార్థులు కావడం జరిగింది. ఈ విద్యార్థులకు మహబూబ్‌నగర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో ఈ నెల మూడో తేది నుండి ఐదవ తేది వరకు నిర్వహించబోయే టోర్నమెంట్లో పాల్గొననున్నారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన లక్పతి విజయ్‌వేణులకు ఫిజికల్ డైరెక్టర్ స్కూ జూనియర్ కాలేజ్ డైరెక్టర్ కొత్త కృష్ణారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ జట్టులో స్థానం సంపాదించుకున్నారు.



# ఎమ్మెల్యే మేడిపల్లికి భద్రత కల్పించాలి

చొప్పదండి ప్రభాతవార్త:
చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యంకు పోలీసులు మరింత భద్రత కల్పించాలని కాంగ్రెస్ పార్టీ బండారి రాజేష్ నేత అన్నారు. ఎమ్మెల్యేకు చంపుతానని బెదిరింపు కాల్స్ రావడం కాల్ చేసిన వారిపై చట్టరిత్యా చర్య తక్షణమే తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు బెదిరింపు కాల్స్ చేసిన వ్యక్తి అఖిలెష్ రెడ్డిగా గుర్తించారని తక్షణమే అతనినిలండన్ నుండి రప్పించి చర్యలు తీసుకోవాలని కోరారు.

# 5న జరిగే మహా ధర్నాను విజయవంతం చేయండి

### - మాజీ చీఫ్‌విప్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్

### - మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ



బాలసముద్రం, ప్రభాతవార్త, నవంబరు 02ః ఈ నెల 5న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద జరిగే ఆటో కార్మికుల మహాధర్నాను విజయవంతం చేయాలని మాజీ చీఫ్‌విప్, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ పిలుపునిచ్చారు. ఆటో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శనివారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆటో కార్మికుల మహాధర్నా పోస్టర్‌ను ఆయన కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత బస్సు ప్రయాణానికి తాము వ్యతిరేకం కాదని, అయితే రాష్ట్రంలో ఉన్న ఆటో కార్మికుల జీవితాలు ఛిద్రం అవుతున్నాయన్నారు. ప్రభుత్వం మానవతా దృక్పదంతో ఆటో కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులకు నెలకు రూ.12వేల భృతి ఇవ్వాలని అన్నారు. ఆటో కార్మికుల కోసం కార్మిక బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. చనిపోయిన ఆటో కార్మికుల కుటుంబాలకు సాయంగా రూ.25లక్షలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 5న ఇందిరాపార్క్ వద్ద జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు జనార్ధన్‌గౌడ్, పులి రజనీకాంత్,ఆటో యూనియన్ నాయకులు సంజీవ, బాబు, జయరాం, స్వామి, కుమారస్వామి, శ్రీధర్‌రెడ్డి, వెంకన్న, రమేష్, దేవేందద్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్‌పై పీడీ యాక్ట్

హనుమకొండ బ్యూరో, ప్రభాతవార్త :




రౌడీ షీటర్‌పై వరంగల్ పోలీస్ కమీషనర్ శనివారం పీడీ యాక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు. నగరంలో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, హత్యకు పాల్పడిన కాశిబుగ్గ, మధురనగర్ ప్రాంతానికి చెందిన గడ్డం సంపత్‌పై వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ జారీ చేసిన పీడీ యాక్ట్ ఉత్తర్వులను మీల్స్ కాలనీ ఇన్‌స్పెక్టర్ వెంకటరత్నం నిందితుడిని హుజూరాబాద్ సబ్‌జైల్‌లో అందజేసి చర్లపల్లి జైలుకు తరలించారు. పీడీ యాక్ట్ అందుకున్న నిందితుడు గత సెప్టెంబర్ నెల 13వ తేదీన మరో నిందితుడితో కలిసి మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిదిలో అతి దారుణంగా కొట్టిన సంఘటనతో పాటు ఇంతేజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్ పరిదిలో దోపిడి కేసులో అరెస్టు చేసి జైలుకు తరలించగా, అలాగే తాడ్వాయి పోలీస్ స్టేషన్ పరిదిలో హత్యకేసు, మరిన్ని హత్యయత్నం కేసుల్లో నిందితుడు జైలుకు వెళ్లిన అతనిలో మార్పు రాకపోవడంతో నిందితుడిపై పీడీ యాక్ట్ నమోదు చేయడం జరిగిందని తెలిపారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే సహించేది లేదని వారిపై చట్టపరమైన చర్యలతో పాటు పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేయడం జరుగుతుందని పోలీస్ కమీషనర్ హెచ్చరించారు.

# మాజీ ఎంపీ వినోద్ కుమార్‌పై బిజెపి నాయకుల ఆగ్రహం

చందుర్తి, ప్రభాతవార్త.



కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్‌పై చందుర్తి బిజెపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం చందుర్తి మండల కేంద్రంలో బిజెపి పార్టీ రాజన్న సిరిసిల్ల ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు సమావేశమై వినోద్ కుమార్‌పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను వినోద్ కుమార్ విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. గతంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఎన్నిసార్లు వచ్చిన కనీసం ప్రధాన మంత్రిని కలవకుండా తెలంగాణ అభివృద్ధికి కృషి చేసిన కేంద్రాన్ని చాలాసార్లు బదునాం చేసిన టిఆర్ఎస్ నేడు కేంద్రంపై చేసినటువంటి వ్యాఖ్యలు శోచనీయమని అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్‌కు చెందిన అభివృద్ధి కార్యక్రమాలు, వారి పాదయాత్రలో పూర్తి స్థాయిలో ప్రజలకు వివరించడం జరిగిందని అన్నారు. కరోనా లాంటి క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొని పార్లమెంట్ ప్రజలకు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండి పార్లమెంట్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లడం జరిగిందని అన్నారు. బండి సంజయ్‌కు బిజెపి పార్టీ అధిష్టానం కేంద్ర హోం మంత్రి హోదా కల్పించి మరింత అభివృద్ధి చేసే అవకాశాన్ని కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు పొంచెట్టి రాకేష్, నాయకులు పెరుక గంగరాజు, చిర్రం తిరుపతి, గడికొప్పుల జీవన్, చింతకుంట సాగర్, వంకాయల కార్తీక్, కూతురు మహేందర్, పెరుక రంజిత్ తదితరులున్నారు.

# బండి సంజయ్‌పై వ్యాఖ్యలు హాస్యాస్పదం

**- పట్టణ బిజెపి అధ్యక్షుడు, కౌన్సిలర్ సంతోష్ బాబు**

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినిపల్లి వినోద్ కుమార్ తన పార్లమెంట్ ప్రజలు ఎక్కడ మరిచిపోతున్నారో అని ఒక ఆవేదన తో శనివారం సిరిసిల్లలో ప్రెస్‌మీట్ పెట్టి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పై చేసినటువంటి వ్యాఖ్యలు పూర్తిగా హాస్యాస్పదం అని వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షుడు, కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు తెలంగాణకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎన్నిసార్లు వచ్చిన కనీసం ప్రధానమంత్రిని వెళ్ళి కలవకుండా తెలంగాణ అభివృద్ధికి సహకరించిన కేంద్రాన్ని చాలాసార్లు బదనాం చేసే కార్యక్రమాలు చేసిన బిఆర్ఎస్ నేడు కేంద్రం పై చేసినటువంటి వ్యాఖ్యలు వారికి ఉన్న అవగాహన లోపం పూర్తిగా కనిపిస్తుందని అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ కు చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు వారి పాదయాత్రలో పూర్తిస్థాయిలో ప్రజలకు వివరించారు. బండి సంజయ్ కి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కేటాయించి పార్లమెంట్ ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్ళడానికి అవకాశం కల్పించినందుకు వారు మరింత కృషి చేసి ప్రజలకు చేరువవుతున్నారని అక్కసుతో నేడు వినోద్ కుమార్ చేసినటువంటి గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు తెలంగాణ యువతను మత్తుకు బానిసలు చేసి అనేకమైన వాగ్దానాలు ఇచ్చి ప్రజలను మోసం చేసి వంచించిన సంగతి తెలిసిందే అన్నారు. దానికి తెలంగాణ ప్రజలు పెద్ద ఎత్తున బుద్ధి చెప్పి వారిని ఇంటికి పంపడం జరిగిందని విమర్శించారు. టిఆర్ఎస్ కు బి టీమ్ అయిన కాంగ్రెస్ ను ప్రశ్నించడం మానేసిన బోయినిపల్లి వినోద్ కుమార్ మీరు ఒకసారి ఆలోచించుకోవాలని, మీ నాయకులు కేటిఆర్ పాదయాత్ర చేస్తా అంటున్నారు ఆలోచించుకొని ప్రెస్‌మీట్ పెట్టె ముందు జాగ్రత్తతో మాట్లాడండి ఎందుకంటే ఎక్కడుండి బిజెపి అన్న మీరు అదే బిజెపి చేతిలో ఓడిపోయారని గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు జూల్టె పాషా, నామాల శేఖర్, నేరెళ్ళ సాయి, రేగుల శ్రీకాంత్, సగ్గు రాహుల్, నగేష్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# గూడూరులో 58 రజక కుటుంబాలతో సామూహిక దీపావళి వేడుకలు

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో రజక సామాజిక వర్గానికి చెందిన 58 కుటుంబాలు కలిసి దీపావళి పండుగను ఘనంగా జరుపుకున్నారు. తరతరాలుగా వస్తున్న ఈ వార్షిక సంప్రదాయం, చెడు పై మంచి సాధించిన విజయాన్ని గౌరవించేందుకు కుటుంబాలు, బంధువులను ఒకచోట చేర్చింది. హిందూ మతంలో అత్యంత ముఖ్యమైన పండుగలలో దీపావళి, చీకటి పై వెలుగు సాధించిన విజయానికి ప్రతీక. గతంలో ఉమ్మడి కుటుంబాలు మూడు నాలుగు తరాలు కలిసి జీవించేది. అయితే కాలం మారింది. ఉమ్మడి కుటుంబాలు సర్వసాధారణంగా మారాయి. ఈ ధోరణిని దిక్కరిస్తూ గూడూరు గ్రామంలో రజక సంఘం వారు కలిసి దీపావళి జరుపుకునే సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. తరతరాలుగా 58 కుటుంబాలు ప్రత్యేక పూజలు చేయడానికి, సాంప్రదాయ భోజనం వండడానికి, మిఠాయిలు మార్చుకోవడానికి గుమిగూడాయి. ఈ సంవత్సరం లక్ష్మీదేవి, కుబేరుడు, వినాయక దేవతలకు విస్తృతమైన అలంకరణలు, ప్రత్యేక పూజలు, నైవేద్యాలతో నోము కోవడం ప్రారంభించారు. అనంతరం అందరూ కలిసి ఒకే చోట పిండి వంటలు వండి తీపి పదార్థాలు చేసి దేవుడికి నైవేద్యం పెట్టారు. తర్వాత అందరూ దేవున్ని ఎత్తుకున్నారు. సాయంత్రం అందరూ కలిసి బాణసంచా కాల్చారు. ఈ నోమును ప్రతి సంవత్సరం ఇలాగే కొనసాగిస్తామని, రజకులు వారి పూర్వీకులు చేసినట్లు కలిసి దీపావళి జరుపుకుంటామని అని వారు తెలుపుతూ



సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ ప్రతిష్టాత్మకమైన సంప్రదాయం తరతరాలుగా రజక సమాజానికి మూల స్తంభంగా ఉంది. కాలం గడిచినా, మారుతున్న సామాజిక గతి ఉన్నప్పటికీ సంఘం ఈ సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడానికి కట్టుబడి ఉంది. ఈ కార్యక్రమంలో 58 కుటుబాలు, వారి బంధువులు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా స్థాయి చెస్ పోటీలకు ఎంపికైన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

శుక్రవారం జగిత్యాలలో జరిగిన జిల్లా స్థాయిలో జరిగిన ఎస్‌జిఎఫ్ ఇంటర్నెట్ (స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్) చెస్ పోటీలలో గొల్లపల్లి ఆదర్శ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు వివిధ విభాగాలలో ప్రథమ స్థానం సాధించి అంతర్ జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. పదవ తరగతి విద్యార్థిని దేవిశ్రీ హర్షిని, ఎనిమిదవ తరగతి విద్యార్థి మహార్ష హశ్విత్ జగిత్యాల జిల్లాలో ప్రథమ స్థానం సాధించి అంతర జిల్లా స్థాయి చెస్ పోటీలకు ఎంపికయ్యారు. గెలుపొందిన విద్యార్థులు అక్కతమ్ముళ్లు కావడం విశేషం గెలుపొందిన విద్యార్థులను మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సుంకరి రవి, వైస్ ప్రిన్సిపల్ తిరుపతి, పాఠశాల ఉపాధ్యాయులు, వి.డి రజిత, ఉపాధ్యాయులు అభినందించారు.



# వేములవాడ వార్త

## చిన్నారిపై పిచ్చి కుక్క దాడి

కోనరావుపేట, ప్రభాతవార్త.

కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన జి.నవ్య అనే నాలుగేళ్ల చిన్నారి ఇంటి ముందు ఆడుకుంటుండగా, పిచ్చి కుక్క దాడి చేసి గాయపరిచింది. బాలికను వెంటనే కుటుంబీకులు కోనరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. పిచ్చి కుక్కల దాడి నుంచి రక్షించాలని ప్రభుత్వాన్ని గ్రామస్తులు కోరుతున్నారు.

## హాంకాంగ్ లో యంగ్ ఏషియన్ సైంటిస్ట్ ఫాలోషిప్ 2024 అవార్డు అందుకున్న వేములవాడ వాసి


వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ కు చెందిన యువకుడు యంగ్ ఏషియన్ సైంటిస్ట్ ఫాలోషిప్ 2024 అవార్డును అందుకున్నారు. హాంకాంగ్ లో శుక్రవారం రాత్రి జరిగిన అవార్డు వేడుకల్లో భారతదేశం తరపున వేములవాడ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంజి జైపాల్ రెడ్డి సోదరుడు గంజి మహిపాల్ రెడ్డి అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మహిపాల్ రెడ్డికి శుభాభినందనలు తెలియజేస్తూ ఆనందం వ్యక్తపరిచారు.

## మాజీ మంత్రి గంగుల కమలాకర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



మాజీమంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాతృమూర్తి లక్ష్మినర్సమ్మ ఇటీవల మరణించగా శనివారం రాత్రి చిత్రపటానికి పూలు వేసి శ్రద్దాంజలి ఘటించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.

## గొల్లపల్లిలో కమ్ముకున్న పొగమంచు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి మండల వ్యాప్తంగా ఉదయం వేళ పొగమంచు కమ్ముకుంది. శనివారం ఉదయం వేళలో పొగమంచు కమ్మేయడంతో వాహనాలు నడిపే వారు లైట్లు వేసుకొని రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి నెలకొంది. మండల వ్యాప్తంగా ఉదయం నుంచి 9 గంటల వరకు పొగమంచు ఉండటంతో ప్రజలు, వ్యాపారస్తులు వ్యవసాయదారులు ఇబ్బందులు పడ్డారు.

# వరిధాన్యం కటింగ్ లేకుండా కొనుగోలు చేయాలి

### - కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే విజ్జన్న

ఓదెల, ప్రభాత వార్త:



కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి వడ్ల కటింగ్‌లు లేకుండా ధాన్యం కొనుగోలు చేపించే బాధ్యత తనదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత వడ్ల కటింగ్ లకు స్థానం లేకుండా చేశామని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు తెలిపారు. ఓదెల మండలంలోని ఉప్పరపల్లి, గోపరపల్లి, హరీపురం, లంబాడ తండా, నాంసానిపల్లి, అబ్బిడిపల్లి, కొమిరే గ్రామాల్లో సింగిల్ విండో, ఐకెపిల ద్వారా కొనుగోలు చేసే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి సన్న వడ్లు వేసుకోమని చెప్పి రైతులను దివాళా తీయించింది బిఆర్ఎస్ ప్రభుత్వం అని విమర్శించారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు. అలాగే సన్న వడ్లు అమ్మితే రైతులకు పరిమితి లేకుండా క్వింటాళ్ కు రూ. 500 చొప్పున బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. తేమ లేకుండా నిర్ణీత కాలంలో వడ్లను తీసుకువచ్చే బాధ్యత రైతులదని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను కోరారు. రైతులకు ఎక్కడ మోసం జరిగిన సహించేది లేదని, ప్రజల ఆశీర్వాదం తమకు ఉన్నంతకాలం ఇదే పద్ధతిని కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ గోపు నారాయణ రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ నాయకులు సింతిరెడ్డి విజేందర్ రెడ్డి, బైరి రవి, గుండేటి మధు, చొప్పరి రాజయ్యా, గట్టు యాదవ్, గాజుల శివ, సిరిశెట్టి ప్రభాకర్, ఈరవేణి శంకరయ్యా, రాపర్తి మల్లేష్, గుగులోతు నిమ్మి, లింగేష్, సతీష్, మోహన్, సింగిల్ విండో డైరెక్టర్లు గుగులోతు పర్ష, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలు

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో శనివారం డాక్టర్, ఎమ్మెల్సీ డాక్టర్ వెంకట్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. జమ్మికుంట పట్టణ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎన్ఎస్‌యుఐ జిల్లా ఉపాధ్యక్షుడు, ఎండి. ఇమ్రాన్ ఆధ్వర్యంలో జమ్మికుంట గాంధీ చౌరస్తాలో కేక్ కట్ చేసి బాణసంచా పెద్ద ఎత్తున పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ప్రజావ్యతిరేక విధానాల పై పోరాటాలు చేసిన నాయకుడు బల్మూరి అని, సుమారు 80 కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టిన అదరక బెదరక బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని నిలదీశారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత బల్మూరి వెంకట్ చేసిన సేవలను అధిష్టానం గుర్తించి అతనికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని, కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి పదవులు వస్తాయి అనడానికి బల్మూరి నిదర్శనం అని అన్నారు. బల్మూరి ఆయురారోగ్యాలతో, మరిన్ని ఉన్నత పదవులను పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సలీం, నాగేంద్ర, శ్రీనివాస్, చంద్రగిరి



శ్రీనివాస్, పోతుల శ్రీనివాస్, రాజమౌళి, సాంబశివ రెడ్డి, చంచెల శ్రీనివాస్, ప్రభుదాస్, ప్రవీణ్, రాజయ్యా, మొగిళి, రమేష్, శ్రీకాంత్, జియా ఉల్ అలి, మహేందర్ పాల్గొన్నారు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన శ్రీనుబాబు

రామగిరి–ప్రభాతవార్త



రామగిరి మండలంలోని రామయ్య గ్రామంలో కన్నూరి ఆశాలు,కన్నూరి సమ్మయ్య,దేవునూరి విజయ్ లు గత కోద్దిరోజులుగా ఆనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే మృతిచెందారు.శనివారం రోజు దుద్దిళ్ళ శ్రీనుబాబు వారి నివాసాలకు వెళ్ళి బాధిత కుటుంబాలను పరామర్శించి,వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.ఆయన వెంట నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## చిన్నారులను ఆశిర్వదించిన శ్రీనుబాబు

రామగిరి–ప్రభాతవార్త



ఉమ్మడి కమాన్‌పూర్ మండలం సీనియర్ పాత్రికేయులు జబ్బార్‌ఖాన్ మనుమరాళ్ళ నామకరణ వేడుక శనివారం స్థానిక సింగరేణి కమ్యూనిటి హాల్లో జరిగింది.వారి ఆహ్వానం మేరకు ఇట్టి కార్యక్రమంలో దుద్దిళ్ళ శ్రీనుబాబు పాల్గొని చిన్నారులను ఆశిర్వదించారు.వారివెంట నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఘనంగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలను శనివారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జయన్న ఫౌండేషన్ అధినేత గుడిపాటి జైపాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యురాలు గుడిపాటి సరితల ఆధ్వర్యంలో బల్మూరి వెంకట్ తో కూడిన భారీ కేక్ ను కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బల్మూరి ఆయురారోగ్యాలతో, మరిన్ని ఉన్నత పదవులను పొందాలని వారు ఆకాంక్షించారు. అలాగే రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా 98 మంది కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు రక్తదానం చేశారు. అనంతరం ప్రభుత్వం ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి అరుకాల వీరేశలింగం, కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి దయాకర్, పొలంపల్లి శ్రీనివాస్ రెడ్డి, వెంకన్న, ఇంద్రారెడ్డి, పిట్టల మొగిళి, మునిగాల మధు, మిడిదొడ్డి అమర్, అప్పాల రఘుపతి, వేల్పుల రత్నం, వేల్పుల ప్రభాకర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# మంథని వార్త

## రచ్చపల్లి గ్రామంలో త్వరలో ఇంటినంబర్ల కేటాయింపులు

### - మాజీ సర్పంచ్ నర్సింగరావు

మంథని – ప్రభాతవార్త

మంథని మండలం రచ్చపల్లి ఆర్అండ్‌బి కాలనిలోని నివాస గృహాలకు త్వరలో ఇంటి నంబర్లు కేటాయించ బడుతాయని గ్రామ మాజీ సర్పంచ్ జనగామ నర్సింగారావు తెలిపారు. రచ్చపల్లి గ్రామ ప్రజలు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న కొత్త నిర్మించిన ఇండ్ల ఇంటినంబర్ల గురించి ఈ పంచాయితీ తెలంగాణ పోర్టల్‌లో పొందుపర్చటానికి గతంలో ఉన్నటువంటి పాత పంచాయితీ రచ్చపల్ల అసైన్‌మెంటు ఇంటినంబర్లు, ఇంటిపన్నులు మినహాయింపుగా మార్పు చేయటానికి ప్రభుత్వ వైబ్‌సైట్లలో మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాలతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో అధికారులకు ఆదేశాలు ఇచ్చి ఎడిట్ ఆప్షన్ కల్పించటం జరిగిందన్నారు. కాగా గత కొంత కాలంగా రచ్చపల్లి గ్రామ ప్రజలు ఎదురుచూస్తున్న ఇంటి నంబర్ల కేటాయింపు త్వరలో పూర్తి అవుతుందని ఆయన తెలిపారు.

## మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం మైదంబండ గ్రామానికి చెందిన బియ్యాని అజయ్ శుక్రవారం రాత్రి గురివేసుకొని ఆత్మహత్య చేసుకోగా, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. అజయ్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించిన మాజీ ఎమ్మెలేయ పుట్ట మధూకర్ మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని, పరామర్శించి, ప్రగాఢ సంతాపాన్ని వ్యక్త పరిచారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి తదితరులున్నారు.

## చర్లపల్లిలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

పశు వైద్య పశు సంవర్ధక శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 15 నుండి నవంబర్ 14 వరకు జరిగే ప్రభుత్వం సరఫరా చేసిన పశువుల గాలికుంటు వ్యాధి నివారణ టీకాల ఉచిత కార్యక్రమం జరుగుతుంది.జగిత్యాల మండలం చర్లపల్లి గ్రామంలో శనివారం 58 ఆవులు,63 గేదెలకు గాలికుంటు వ్యాధి ప్రాణాంతకమైందని ఇది వైరస్ వ్యాధి సూక్ష్మతి సూక్ష్మజీవుల వలన పశువులకు ప్రబలి అధిక జ్వరం నోటిలో పొక్కులు పొడవడం సొంగ కారడం మేతమేయలేని స్థితిలో ఉండి పశువులు చనిపోయే ప్రమాదంలో ఉన్నందున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు ఇప్పించుకొని పశువులను కాపాడాలని పాడి రైతులకు సూచనలు అందజేశారు. పొలాస వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్,పోరుమల్ల వెటర్నరీ అసిస్టెంట్ గరిగంటి రవి,ఆఫీస్ సబార్డినేట్ అనిత,గ్రామ పంచాయతీ సెక్రెటరీ మౌనిక పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.



# కుల గణన సర్వేతో సరికొత్త వెలుగులు

**- సమాజంలో సమానత్వం దిశగా సాటిలేని అడుగులు**

**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

కుల గణన సర్వే సరికొత్త వెలుగులు ఏర్పడుతాయని పెద్దపల్లి రామగుండం ఎమ్మెల్యేలు విజయ రమణా రావు, రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అన్నారు. పెద్దపల్లిలోని ఆర్‌కె గార్డెన్స్‌లో జరిగిన కుల గణన సమగ్ర కుటుంబ సర్వేపై రౌండ్ టేబుల్ సమావేశాన్ని బిసి సంఘాలతో ఏర్పాటు చేశారు. సమగ్ర కుల గణన ద్వారా ఇంటింటి సర్వే అవశ్యకతను ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన హామీల విధంగా కుల గణన చేసి ఎన్రోల్మెంట్ అధికారులతో ప్రతి ఇంటికి గడపకి వెళ్లి సమగ్ర సర్వే అంశాలను వివరించారు. కుల సంఘాల నాయకులు, మేధావులు కుల గణన పట్ల సలహాలను సూచనలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, ప్రాథమిక వ్యవసాయ



మార్కెట్ చైర్మేన్ ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాష్ రావు, పట్టణ కౌన్సెలర్లు, రామగుండం కార్పొరేటర్లు, మంథని నాయకులు, పలు కుల సంఘాల నాయకులు, సభ్యులు, మహిళలు, పెద్దపల్లి, రామగుండం, మంథని, ధర్మపురి నియోజక వర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలున్నారు.

# ప్రతి మున్సిపల్ కార్మికుడు.. నా కుటుంబ సభ్యుడే

**- విధిగా ఇన్సూరెన్స్ చేసుకోవాలి.. కమీషనర్ మహ్మద్ అయాజ్**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** జమ్మికుంట మున్సిపాలిటీలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడు నా కుటుంబంలో సభ్యుడేనని, కార్మికులు అన్ని విదాల సంతోషంగా ఉంటేనే, మున్సిపాలిటీ పరిధిలో ప్రణాళిక బద్దంగా అన్ని వార్డులలోని ప్రజలందరికి సకాలంలో పారిశుద్య పనులు నిర్వహించి, పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తామని జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్ అన్నారు. శనివారం జమ్మికుంట మున్సిపాలిటీలో పనిచేస్తున్న సిబ్బంది, కార్మికులకు ప్రత్యేకంగా పాత మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్మికులను ఉద్దేశించి కమీషనర్ అయాజ్ మాట్లాడారు. ప్రతి మున్సిపల్ కార్మికునికి (జీవిత భీమా) ఇన్సూరెన్స్ స్కీమ్స్‌పై అవగాహన కల్గి ఉండాలని, ప్రతి ఒక్కరికి ఆరోగ్య భీమా, జీవిత భీమా ఇన్సూరెన్స్‌లపై అవగాహన కల్పించారు. ప్రతి కార్మికుడు చేస్తున్న పారిశుద్య పనిని వృత్తి నిబద్దతతను, సామాజిక బాధ్యతగా స్వీకరించి, చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. మనం చేసే పనికి నామోషీగా (నాదాన్‌గా) ఫీల్ కావద్దని, ప్రతి పారిశుద్య కార్మికుడు పట్టణానికి కుటంబ పెద్ద అని ఆయన అన్నారు. మీరు ఆరోగ్యంగా ఉండి, మీ కుటుంబాలు బాగుంటేనే మున్సిపాలిటీ





బాగుటుందన్నారు. మున్సిపాలిటీలలో తగిన వాహనాలు లేవని, తొందర్లోనే కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. గతంలో మరణించిన కార్మికునికి ఇన్సూరెన్స్ లేకపోవడం వల్ల రెండు లక్షల రూపాయలు రాలేదన్నారు. ప్రతి కార్మికుడు ఇన్సూరెన్స్ విధిగా చేసుకోవాలని, అది కుటుంబాలను ఆదుకుంటుందని కమీషనర్ మహ్మద్ అయాజ్ అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో మొదలవుతున్న ఈ చలికాలం సీజన్‌లో ఎక్కడైన తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా సేకరించి, డంపింగ్‌యార్డుకు తరలించాలని, ఎక్కడ కూడా చెత్తకు నిప్పంటించరాదని, ఈ విషయం ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. పట్టణంలోని పరిసరాల పరిశుభ్రతే మున్సిపల్ సిబ్బంది లక్ష్యంగా ముందుకు సాగుదామని అందరు చేయుతనివ్వాలని కమీషనర్ మహ్మద్ అయాజ్ కార్మికులకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో యూనిసెఫ్ స్టేట్ సభ్యుడు ఫణీంద్రకుమార్, జిల్లా ప్రాజక్ట్ కో ఆర్డినేటర్ కిషన్‌స్వామి, కో ఆర్డినేటర్ సిహెచ్ రవీందర్, మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి, సానిటరి ఇన్‌స్పెక్టర్ సదానందం, హెల్త్ అసిస్టెంట్ మహేష్, ఎన్విరామెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, మాతంగి నరేష్, జవాన్‌లు, మున్సిపల్ కార్మికులు పలువురు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీ ప్రకారం కులగణన చేస్తున్నాం

**- దీని ఆదారంగానే స్థానిక సంస్థల ఎన్నికలు**

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 02, ప్రభాతవార్త:** రాహుల్‌గాందీ ఇచ్చిన హామీ మేరకు కుల గణన చేపట్టామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని కె కన్వెన్షన్ హాల్‌లో జరిగిన సమగ్ర కులగణన ఇంటింటి సర్వే అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలో శనివారం కులగణనపై అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాందీ పిలుపు మేరకు కులగణన చేపడుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కులగణన చేస్తామని ఇచ్చిన హామీ ప్రకారం చేస్తున్నట్లు వెల్లడించారు. మూడు నెలల్లో కులగణన పూర్తి చేసి హైకోర్టుకు నివేదిక సమర్పిస్తామని ఆయన తెలిపారు. అన్ని వర్గాలకు విద్య, వైద్యం, ఉపాది అవకాశాలపై సలహాలు సూచనలు అందించాలని కోరారు. రాష్ట్రంలో 80 వేల మంది ఉద్యోగులతో సర్వే చేస్తున్నామని 50 ప్రశ్నలతో ఒక్కో ఉద్యోగికి 150 ఇండ్లు కేటాయించినట్లు పెర్కోన్నారు. గ్రామాల్లో ఉన్న పార్టీ నాయకులు సర్వేకు వచ్చిన అధికారులకు సహాయ సహకారాలు అందించాలని ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు ఈ సర్వేలో పాల్గొని పండుగ వాతవరణంలో కులగణ చేయాలని పెర్కోన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు కులగణన ఆదారంగానే జరుగుతాయని చెప్పారు.



రాజకీయాలకు అతీతంగా కులగణన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన ఏడు లక్షల అప్పులకు ప్రతి నెల వడ్డీ కింద 6 వేల కోట్లను ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. రైతు రుణమాఫీ మొదటి విడత చేయడం జరిగిందని ఆదార్ కార్డుల్లో తప్పులు ఉండడం మూలంగా కొందరి రైతుల్లో పూర్తి స్థాయిలో రుణమాఫీ కాలేదని త్వరలో వారికి కూడ రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమమే ద్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆది శ్రీనివాస్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కటుకం మృత్యుంజయం, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, వ్యవసాయ మార్కెటి కమిటీ చైర్‌పర్సన్ వెలుముల స్వరూప తిరుపతి రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు చొప్పదండి ప్రకాష్, మాజీ అద్యక్షుడు సంగీతం శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు సూర దేవరాజ్, నాయకులు గొనే ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానం కేంద్రానికి స్థలం కేటాయించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి ధర్మనాయక్ తండ బంజారా రైతులు వినతి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



సారంగాపూర్ మండల ధర్మానాయక్ తాండ గ్రామ బంజారా రైతులు వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నారు.ఎక్కువగా వరి పండిస్తారు.గత ఐదు సంవత్సరాల నుండి ప్యాక్స్ సొసైటీ ద్వారా కొనుగోలు చేస్తున్నారు.వడ్లు పోయడానికి స్థలం లేనందున రోడ్లకు ఇరువైపులా వడ్లు పోసుకుంటున్నారు.దానివల్ల వాహనదారులకు ఇబ్బంది కలుగుతుంది.కావున గ్రామ శివారులో ఉన్న ఖాళీ స్థలాన్ని వడ్లు కొనుగోలు కేంద్రానికి కేటాయించాలని ధర్మానాయక్ తాండ బంజారా రైతులు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కోరారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఉన్నత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు.ధర్మానాయక్ తాండ రైతులు ఎన్నో రోజుల సమస్యను పరిష్కరించినందుకు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యేను కలిసిన మంచినీళ్ల బావిప్రాంత వివిధ కుల సంఘాల సభ్యులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్‌ను వారి నివాసంలో కలిసిన మంచినీళ్ల బావి ప్రాంత వివిధ కుల సంఘాల సభ్యులు,మంచినీళ్ల బావిప్రాంతంలో చింతకుంట వెళ్లేదారిలో ప్రభుత్వ స్థలం,ఎఫ్టీఎల్ బఫర్ జోన్ స్థలాన్ని కొంతమంది వ్యక్తులు షెడ్లు ఏర్పాటు చేసి కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని,అట్టిస్థలం కబ్జా చేయడం వల్ల చింతకుంట మత్తడి నీరు,వర్షపు నీరు వెళ్లే దారి లేక ప్రజలకు ఇబ్బందిగా మారుతుందని,ఇట్టి అక్రమణలను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని వినతి ఎమ్మెల్యేకు అందించారు.స్పందించిన ఎమ్మెల్యే మున్సిపల్ కమీషనర్ దృష్టికి తీసుకెళ్లి అక్రమ కబ్జాలను కట్టడాలను అరికట్టడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పంబాల రాంకుమార్,వివిధ కుల సంఘాల నాయకులు సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆసుపత్రిలో గణనీయంగా పెరిగిన ఆర్థో సేవలు

**- అభినందించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్తో సర్జరీలు గణనీయంగా పెరగాలని, కృషి చేసిన ఆర్తోపెడిక్ విబాగాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు. జిల్లా ఆసుపత్రిలో గతంలో నెలకు 4 ఆర్తో సర్జరీలు జరుగగా, కేసులు గణనీయంగా పెరుగుతూ వచ్చి, ఆగస్టు నెలలో 29, సెప్టెంబర్ నెలలో 40, అక్టోబర్ నెలలో 51 సర్జరీలు జరిగాయని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఆసుపత్రిలో సీనియర్ ఆర్తో పెడిక్ వైద్యులు కుమార్, శ్రీనివాస్ రెడ్డి అందుబాటులో ఉన్నారని, ఎలాంటి క్లిష్టమైన ఆర్తో సర్జరీని సమర్థవంతంగా నిర్వహించడానికి సరిపడా నైపుణ్యం, అనుభవం ఆర్థో వైద్యులకు ఉందని అన్నారు. ఆరుగురు నవజాత శిశువులకు చికిత్స అందించామని అన్నారు. కృషి చేసిన ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను, ఆర్థో, అనస్థీషియా వైద్యులను కలెక్టర్ అభినందించారు.

## ఆదివారం రోజున జగిత్యాల పరిసర గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాలలో ఆదివారం 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రం వాటర్ వర్క్స్ (రాజేశుని గుట్ట)లో మరమ్మత్తులు నిర్వహిస్తున్న దృష్ట్యా ఉదయం 9 గంటల నుండి మద్యాహ్నాం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది.కావున హుస్నాబాద్,లింగంపేట,ఇంటస్ట్రీయల్ ఫీడర్‌లలో గల విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని శనివారం సంబంధిత విద్యుత్ అధికారి ఎ.రాజిరెడ్డి డివిజినల్ ఇంజనీర్ తెలిపారు.

# పెద్దూర్ కేజీబీవీ అకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్ కేజీబివి పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ శనివారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా తొమ్మిది తరగతులు కొనసాగుతూ ఉండగా తరగతి గదుల్లోకి వెళ్లి ఉపాధ్యాయిల బోధనను పరిశీలించారు. 8వ తరగతిలో ఇంగ్లీషు పాఠ్యంశాన్ని ఉపాధ్యాయిరాలు బోధిస్తూ తరగతి గదిలో కలెక్టర్ కూర్చిండి పరిశీలించారు. విద్యార్థులతో ఇంగ్లీష్ పాఠ్యంశాలు చదించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ చదువుపై ప్రత్యేక శ్రద్ద చూపాలని అన్నారు. ప్రతి రోజు ఇంగ్లీష్ మ్యాథ్ సైన్స్ సోషల్ తదితర అంశాలపై పట్టు సాధించాలంటే చదవించాలని, రాయించాలని స్పెషల్ ఆఫీసర్ పావని సూచించారు.



# 48గంటల వ్యవధిలో ధాన్యం చెల్లింపులు పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- ధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులతో రివ్యూ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లోగా మద్దతు ధర చెల్లించేలాచర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ధాన్యం కొనుగోలుపై అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు జిల్లాలో పూర్తి స్థాయిలో ప్రారంభించాలని అన్నారు. సోమవారం నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని సంబంధిత రైస్ మిల్లులకు కేటాయించాలని కలెక్టర్ ఆదేశించారు. రైస్ మిల్లుల వద్ద ఎక్కడ ధాన్యం కోతలు ఉండటానికి వీలు లేదని, ధాన్యం నాణ్యతను కొనుగోలు చేసే సమయంలోనే పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. నాణ్యత ప్రమాణాల ప్రకారం ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించాలని, రైతులకు ఎక్కడ ఎటువంటి ఇబ్బంది కలగవద్దని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మద్దతు ధరకు సంబంధించిన



పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి ఆదిరెడ్డి, జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులున్నారు.

# ధాన్యం రవాణాకు ఇబ్బందులు లేకుండా చర్యలు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- ధాన్యం రవాణాపై సంబంధిత అధికారులతో రివ్యూ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం రవాణాకు ఎక్కడ ఇబ్బందులు లేకుండా అవసరమైన వాహనాలు సమకూర్చాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ధాన్యం రవాణాపై అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి సంబంధిత అధికారులత సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం రవాణా కోసం అవసరమైన మేర వాహనాలను సమకూర్చాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు అవసరమైన వాహనాలను ఎప్పటికప్పుడు సరఫరా చేస్తూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం రవాణా జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల,



జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## సింగరేణి ఆర్జీ 2లో 79శాతం బొగ్గు ఉత్పత్తి

**- జీఎం ఎల్‌వి.సూర్యనారాయణ**

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో అక్టోబర్ మాసానికి 9,17,700 టన్నులకు గాను 7,25,883 టన్నులతో 79శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు జీఎం ఎల్‌వి.సూర్యనారాయణ శనివారం వెల్లడించారు. అలాగే ఆర్థిక సంవత్సరం 2024-25లో గడిచిన 7 నెలలకు లక్ష్యాలలో 45,29.000 టన్నులకు గాను 46,60,369 టన్నులతో 103శాతంలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించినట్లు తెలిపారు. ఆర్జీ 2 ఏరియా నుంచి 6,54,916 టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందని తెలిపారు. అలాగే ఓవర్ బర్డెన్ తొలగింపు లక్ష్యాలలో 59,84,000 క్యూబిక్ మీటర్లకు గాను 43,05,269 క్యూబిక్ మీటర్లతో 72శాతంగా సాధించినట్లు జీఎం ఎల్‌వి.సూర్యనారాయణ తెలిపారు. వర్షాల కారణంగా ఓబి తొలగింపులో వెనుకబడినట్లు, రానున్న రోజుల్లో ఏరియాకు కేటాయించిన లక్ష్యాలను ఛేదించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించడానికి అధికారులు, ఉద్యోగులు సమష్టి కృషి చేయాలని కోరారు.



# మహిళల రక్షణ కోసం జిల్లా షీటీం

**జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** మహిళల రక్షణ కోసం జిల్లా షీటీం పని చేస్తుందని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. శనివారం జిల్లా ఎస్పి కార్యాలయంలో జిల్లా షీటీం సిబ్బందికి ప్రశంశ పత్రాలు జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ జిల్లాలో మహిళల రక్షణ కొరకే షీటీం ఉన్నదని విద్యార్థినులు మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడోద్దని ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.మహిళలు చిన్న పిల్లల రక్షణ విషయంలో పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు.మహిళల భద్రత ఆకతాయిల వేధింపుల నుండి రక్షణ కోరకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. జిల్లాలో విద్యార్థినులపై వేదింపులు మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే పోకిరీలను గుర్తించి 42 కేసులను నమోదు చేయడం జరిగిందని అన్నారు. మరికొంత మంది



కుటుంబాల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో షీటీం సిబ్బంది ప్రమీల,వీరయ్య, ప్రియాంక,రవళి, పాల్గొన్నారు.

## రాజన్నను కుటుంబ సమేతంగా దర్శించుకున్న తెలంగాణ స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ చైర్మన్



**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని శనివారం తెలంగాణ స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ చైర్మన్ జె.శ్రీనివాస రావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు ఆయనకు వేదోక్త ఆశీర్వచనం అందించారు. ఆలయ పర్యవేక్షకులు బి.తిరుపతి రావు శాలువా కప్పి లడ్డూ ప్రసాదం అందజేశారు. వారి వెంట పిఆర్‌ఓ ఎడ్ల శివ సాయి, వేములవాడ పట్టణ సిఐ వీర ప్రసాద్, ఆలయ సిబ్బంది ఉన్నారు.

## ప్రతి కుటుంబం వివరాలు తప్పులు లేకుండా సేకరించాలి

**- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**





**కొనరావుపేట, ప్రభాతవార్త:** హౌస్ లిస్టింగ్ సర్వేలో ప్రతి కుటుంబం వివరాలు తప్పులు లేకుండా సేకరించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)లో కొనరావుపేట మండలం కొలనూర్, ధర్మారంలో కొనసాగుతున్న సర్వే ప్రక్రియను అదనపు కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ ఎన్యూమరేషన్ బ్లాక్ పరిధిలోని దాదాపు పది ఇండ్లలో చేపట్టిన హౌస్ లిస్టింగ్ సర్వేను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే)లో బాగంగా ఈ నెల 02 నుంచి 03 వరకు హౌస్ లిస్టింగ్ సేకరిస్తారని వివరించారు. ఇక్కడ ఎస్డీసి రాధాబాయ్, ఆర్డీఓ రాజేశ్వర్, అధికారులు తదితరులున్నారు.

## కమిషనరేట్‌లో నిషేధాజ్ఞల కొనసాగింపు

**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రామగుండం కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, అనుమతి లేని డ్రోన్, డిజె సౌండ్స్‌పై నిషేధాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషన్ ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో, అదేవిధంగా చిన్న పిల్లలు, వృద్దులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడుకునేందుకు భారీ సౌండ్‌లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలను 01.11.2024 నుంచి 01.12.2024 వరకు కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాల పరిమితి పొడగించబడే అవకాశం కూడా ఉందని తెలిపారు. బిఎన్ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

